సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 18 | అక్టోబర్ | 2024 | పేజీలు : 18



## బాణా సంచా విక్రయ కేంద్రాల అనుమతి కై దరఖాస్తు చేసుకోండి

ఈనెల 23వ తేదీలోపు దరఖాస్తుకు అవకాశం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2 లో








# బతుకులు ఆగం

అన్ లైన్ ఆటలకు బానిసలవుతున్న జనం

రూ. 10 నుండి మొదలై వేల వరకు ఆడుతున్నారు

లక్షలు సంపాదించవచ్చనే భ్రమల్లో పడి పోతున్న యువత

రూ. లక్షలు పోగొట్టుకుని

అప్పుల ఊబిలో కూరుకుపోతున్న వైనం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 17: అన్ లైన్ ఆటలకు జనం బానిసలవుతున్నారు. చేతిలో సెల్ ఫోన్ పట్టుకొని అన్ లైన్ ఆటల్లో మునిగి తేలుతున్నారు. దాదాపు అందరి చేతిల్లో ఉన్న స్మార్ట్ ఫోన్ల కు ఏదో ఒక గేమ్ కు సంబంధించిన మెసేజ్ లు వస్తున్నాయి. దాన్ని క్లిక్ చేస్తే చాలు సులువుగా డబ్బులు సంపాదించుకోవచ్చునని వస్తున్న యాడ్స్ వాళ్లను ఆట వైపు మరలేలా చేయడంతో అన్‌లైన్ ఆటలకు బానిసలవుతున్నారు. సులువుగా డబ్బు సంపాదించాలన్న అత్యాశతో యువత అన్లైన్ గేమ్‌లతో లక్షలు పోగొట్టుకుని మిగతా 2లో..

## జాతీయ అవార్డు అందుకున్న అల్లం బాలిరెడ్డి

బాలిరెడ్డి కృషి అభినందనీయం

ప్రతి గ్రామం మరియపురంను ఆదర్శంగా తీసుకోవాలి

మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్

2 లో





2 లో

## ఇసుక లారీ ప్రమాదానికి ఒకరు బలి

## అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు

4 లో



సూర్య

ప్రముఖ దినపత్రిక అడ్వర్టైజ్మెంట్ విభాగములో వరంగల్ ,హనుమకొండ జిల్లా కేంద్రంలో పనిచేయుటకు అనుభవం గల

యాడ్ ఎగ్జిక్యూటివ్స్

కావలెను

వేతనం : 18000/- ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు వెంటనే సంప్రదించవలసిన నెం

9885221755

## బాణా సంచా విక్రయ కేంద్రాల అనుమతి కై దరఖాస్తు చేసుకోండి



వరంగల్ క్రైమ్, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): తాత్కాలిక బాణాసంచా విక్రయాలకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు,సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేశారు.దరఖాస్తు చేసుకునే ఔత్సాహికులు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్. ఓ. సి తో పాటు, ప్రయివేటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం,అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం,పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేస్తున్నట్లయితే వారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, అదాలట్ శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్ చాలన్ త,పూర్తి చేసి అక్టోబర్ 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారని అన్నారు.ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## ఇసుక లారీ ప్రమాదానికి ఒకరు బలి

మహదేవ్పూర్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: ఇసుక లారీ అతివేగంతో ద్విచక్ర వాహనానికి డి కొట్టడంతో ఒక వ్యక్తి బలయ్యాడు. మహాదేవపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బెగ్లూరు గ్రామానికి చెందిన దోమల రమేష్ (30) మరో వ్యక్తి మల్కాల లక్ష్మీనారాయణ ఇద్దరు కలిసి పొలం వద్దకు వెళుతున్న క్రమంలో గురువారం మధ్యాహ్నం ఎల్ అండ్ టి రోడ్డు వద్దకు రాగానే సూరారం వైపు నుండి కుదురుపల్లి వైపు వెళ్తున్న ఇసుక లారీ టీఎస్ 16 యు డి 1899 నెంబర్ గల లారీ అతివేగంతో వచ్చి రమేష్ వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో రమేష్ అదే లారీ టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనకాల కూర్చున్న మల్కాల లక్ష్మీనారాయణ తలకు దెబ్బలు తగలడంతో మహదేవ్పూర్ లోగల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య దోమల జ్యోతి ఫిర్యాదు మేరకు మహదేవ్పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బతుకులు ఆగం

మొదటి పేజీ తరువాయి..

బతుకులు ఆగం చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో చాలా మంది యువకులు అన్లైన్ గేమ్స్ ను అలవాటు పడి అప్పుత ఊబిలో కూరుకు పోతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇటీవల కాలంలో జరిగిన పలు సంఘటనలను పరిశీలిస్తే అన్ లైన్ ఆటలతో ఎంతో మంది జీవితాలు బలవుతున్నట్లు స్పష్టం అవుతుంది. పల్లె, పట్నం తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో యువకులు పొద్దస్తమానం చేతిలో సెల్ఫోన్ పట్టుకొని అన్ లైన్ ఆటల్లో ముని గి తేలుతున్నారు. కొందరు విద్యార్థులు కూడా అన్ లైన్ లకు అలవాటు పడి చదవులను నాశనం చేసుకుంటున్నారు. దీంతో చాలా మంది వాటిని నమ్మి ఆ ఊబిలో దిగి కూరుకుపోతున్నారు. తేరుకునే సరికి అప్పులు కుప్పవుతున్నాయి.

### బానిసలవుతున్న జనం....

అన్ లైన్ గేమింగ్ సరదాగా మొదలై క్రమంగా వ్యసనంగా మారుతోంది. ఓటములే తప్ప విజయాలు కనిపించని జూదంలో కొందరు కసిగా ఆడుతూ ఉన్నదంతా పోగొట్టుకుంటున్నారు. అప్పులు చేసి మరింత ఊబిలో కూరుకుపోతున్నారు. అప్పులు తీర్చేందుకు కొందరు అడ్డదారులు తొక్కుతుండగా మరికొందరు జీవి తాలను అర్థంతరంగా ముగిసిన సంఘటనలు ఉన్నాయనే వ్యాఖ్యలు పలువురు వ్యక్తం చేశారు

### అప్పుల ఊబిలో...

ఉమ్మడి జిల్లాలో అన్లైన్ గేమ్ ల మూలంగా వందలాది మంది అప్పుల పాలైనట్లు తెలుస్తోంది. పట్టణాలే కాకుండా మారుమూల గ్రామాల్లో సైతం యువకులు , విద్యార్థులు అన్ లైన్ గేములో లక్షల కు లక్షలు పోగొట్టుకున్నారు. రూ. 10 తో మొదలై లక్షల వరకు ఆడుతున్నారు. ఒక్కోసారి ఆట తమకు అనుకూలంగా ఉందనగానే మరి ఎంతంటే అంత తగలేస్తున్నారు. కుటుంబ సభ్యులకు తెలియ కుండా అప్పులు చేసిన వారిలో కొందరు అప్పు తీర్చేందుకు అడ్డదారులు తొక్కుతున్నారు.



మహిళల మెడల్లోంచి అభరణాలు లొక్కెళ్లే ప్రయతంలో పోలీసులకు చిక్కిన సం ఘటనలు ఉన్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అంతే కాకుండా అప్పులు తీర్చలేక కొందరు బాధితులు మృత్యువును ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా యువత లేని ఆశలకు పోయి అన్ లైన్ గేముల్లో లక్షలు కోల్పోయి రోడ్డున పడ్డి న సంఘటనలు ఉన్నాయి. కుటుంబ సభ్యులకు సమాధానం చెప్పలేక , అ ప్పులు తీర్చే మార్గం కానరాక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయనే వ్యాఖ్యలు పలువురు వ్యక్తం చేశారు. ఫోన్ లతో ఎక్కువ సేపు కాలక్షేపం చేస్తున్న వారిలో చాలా మంది అన్ లైన్ గేమ్ లు ఆడుతండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు దృష్టి సారించి ఈ వ్యసనానికి దూరం చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

## రాఘవాపూర్‌లో శివాజీ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్17,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ గ్రామంలో నవచైతన్య యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టకై గురువారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కాసాని మల్లయ్య, కాసాని అంజయ్య, యూత్ సభ్యులు బింగి రవీందర్ ,పింగిలేటి రీగన్ రెడ్డి, కొత్తూరి శ్రీనివాస్, ఏదుల శ్రీకాంత్,మేరుగు క్రాంతి కుమార్, రావుల సాంబరాజు, మూసిని శ్రీకాంత్, కనక విద్యాసాగర్ పాల్గొన్నారు.



# జాతీయ అవార్డు అందుకున్న అల్లం బాలిరెడ్డి

### బాలిరెడ్డి కృషి అభినందనీయం
### ప్రతి గ్రామం మరియపురంను ఆదర్శంగా తీసుకోవాలి
### మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్

గీసుగొండ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) ప్రతి గ్రామం మరియపురం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుంటే అభివృద్ధిలో ముందడుగు వేయొచ్చని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ అన్నారు.గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి పట్టణంలో అగ్రశ్రీ సంస్థ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో ప్రకటించిన రాజీవ్ గాంధీ మెమోరియల్ లెక్చర్ ,రాజీవ్ గాంధీ నేషనల్ అవారడ్స్ కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గాంధీ గ్రామ స్వరాజ్ నేషనల్ అవార్డ్ ను మాజీ కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కర్నాటక ఐదవ ఆర్థిక సంఘం ఛైర్మన్ నారాయణ స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ణాటక స్టేట్ పంచాయతీ పరిషత్ బెంగళూరు ,వెంకట్రావు గొర్పాడా,అగ్రశ్రీ సంస్థ డైరెక్టర్ డి ఎస్ సుందర్ రామ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి చింతా మోహన్ చేతుల మీదుగా తాజా మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి రాజీవ్ గాంధీ జాతీయ స్థాయి ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్నారు.అనంతరం మాజీ కేంద్ర మంత్రి,సంస్థ ప్రతినిధులు,ప్రముఖులు మాట్లాడుతూ దేశంలో 6 రాష్ట్రాలు ఎంపిక చేసి అందులో తెలంగాణ నుండి వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని మరియపురం ఎంపిక కావడం గొప్ప విషయమని అన్నారు. సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికోసం అల్లం బాలిరెడ్డి చేసిన కృషి,సేవా కార్యక్రమాలను




పరిగణలోకి తీసుకొని అవార్డు ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ప్రతి గ్రామం మరియపురంను ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# వైద్య విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తాం

**జిల్లా వైద్య కళాశాలను సందర్శించిన కలెక్టర్ ఎమ్మెల్యే**

**విద్యార్థుల కోసం రెండు బస్సులు ఏర్పాటు**

**ఈ నెల21 నుండి రెండో సంవత్సరం వైద్య విద్యార్థులకు తరగతులు ప్రారంభం**

**హాస్టల్ నుండి కళాశాల వరకు సిసి రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ ఎమ్మెల్యే హామీ**

గణపురం అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య:జిల్లా మెడికల్ కళాశాలలో చదువుకుంటున్న వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. గురువారం గణపురం మండలం చెల్పూర్ శివారులోని జిల్లా వైద్య కళాశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల హాస్టల్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల నిర్వహణపై ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కలెక్టర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హాస్టల్ నుండి నేరుగా రెండు బస్సులను ఆసుపత్రి వరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 21 నుండి రెండవ సంవత్సరం వైద్య విద్యార్థులకు తరగతులు ప్రారంభమవుతాయని, కళాశాల నుండి హాస్టల్ వరకు నూతనంగా సిసి రోడ్డు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని వారు ఈసందర్భంగా అన్నారు.





కళాశాలను సందర్శించి విద్యార్థుల కోసం బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు సిసి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చిన కలెక్టర్ ఎమ్మెల్యేలకు కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 17, మేజర్ న్యూస్: మహర్షి వాల్మీకి జయంతిని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి గొప్ప మహర్షి అని పేర్కొన్నారు. రామాయణాన్ని రచించిన మహా ముని వాల్మీకి అని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి ఆచరించిన ఆదర్శాలను మనం ఆచరించాలన్నారు. సమావేశంలో బోయ వాల్మీక సంఘం నాయకులు అడిగిన అంశాలపై అదనపు కలెక్టర్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దామాషా ప్రకారం వర్తించే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర జిల్లా అధికారులతో పాటు బోయ వాల్మీకి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భోగి కృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షుడు నిగ్గుల వెంకటప్రసాద్, సంఘం నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 17 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్ర ఫటానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ దినం జాతిని గుర్తుంచుకునే రోజు, ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి. ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల కరికులంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసు కోవడం నేటి తరానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్లు మహేశ్ బాబు, శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీ సీఈఓగా మాధురి షా

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ని మర్యాద పూర్వకంగా కలిసిన జడ్పీ సీఈఓ**



జనగామ అర్బన్, అక్టోబర్ 17, మేజర్ న్యూస్: జడ్పీ సీఈఓ గా మాధురి షా గురువారం బాధ్యత లు స్వీకరించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ని కలెక్టరెట్ లో జడ్పీ సీఈఓ మర్యాద పూర్వకంగా కలిశారు.గుజరాత్ సెక్రటేరియేట్ సర్వీస్ 2018 బ్యాచ్ కి చెందిన మాధురి షా తెలంగాణ రాష్ట్రానికి డిప్యూటేషన్ పై రాగ గురువారం నుండి జనగామ జిల్లా జడ్పీ సీఈఓగా విధులు నిర్వహించనున్నారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



వరంగల్ క్రైం బ్యూరో అక్టోబర్ 17 సూర్య న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతి, యువకులకు ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ షార్ట్ ఫిల్మిలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేదీలోపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 ౦ 8 సైజ్ ఫోటోలను వరంగల్ పోలీసు కమిషనరేట్ పీఆర్డీఓకు అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ సైబర్ నేరాలు ఈవ్టీజింగ్ ర్యాగింగ్ మత్తు పదార్థాల సేవనం, వాటి అనర్థాలు ఇతర సంద ర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు. ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు



వర్ధన్నపేట అక్టోబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండలం లోని కొత్తపల్లి గ్రామంలో పోశాల రాజబాబు (45) అనే కౌలు రైతు ఆత్మహత్య చేసుకోన్నాడు తాను కౌలుచేస్తున్నా 3 ఎక రాలలో అప్పు చేసి పత్తి పంట వేయగా దిగుబడి రాకపోవడం తొ ఆర్థిక ఇబ్బందుల్లో కురుకొని మనోవేదనకు గుర్యైన కౌలు రైతు అర్ధరాత్రి సమయంలో ఊరి చివర చెట్టుకు ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు భార్య సువర్ణ ఇచ్చిన పిర్యాదుతొ కేసు నమోదుచేసి విచారణ చేపట్టిన వర్ధన్నపేట పోలీసులు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థిని ద్రాక్షాయని

### అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ, ఉపాధ్యాయులు



చెన్నారావుపేట అక్టోబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): వరంగల్ రెడ్డిపాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలో జరిగిన వరంగల్ జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల సాఫ్ట్ బాల్ పోటీలలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని చిలపాక ద్రాక్షయని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ గురువారం తెలిపారు. బుధవారం జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారని రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 19, 20వ తేదీలలో వరంగల్ జిల్లా రెడ్డి పాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలోనే జరుగుతాయని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.రాష్ట్ర సాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని ఉప్పరపల్లి విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని, విద్యార్థిని ద్రాక్షాయనిని ప్రధానోపాధ్య యురాలు జయ, ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరలు అభినందించారు.

# నేడు ప్రతి మండలం పరిధిలో ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి .ప్రావిణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి ,అక్టోబర్ 17, మేజ న్యూస్: హనుమకొండ జిల్లాలోని ప్రతి మండల పరిధిలో ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అనగా నేడు ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, ఏపీఎంలు, సీసీలు, వీవోఏలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన వివరాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, ఏపీఎంలు, వీవోఏలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ డేటా ఎంట్రీ పక్కాగా చేయాలన్నారు. ప్రతి రోజు ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రతి రైతుకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం వివరాలను కరెక్ట్ గా నమోదు చేయాలన్నారు. ఒకవేళ ఒకదానికి బదులుగా మరొకటి నమోదు చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగేటట్టు చూసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఏపీఎంలు పాటించాల్సిన విధి విధానాలను వివరించారు. కార్యక్రమంలో డీఆర్డీవో నాగ పద్మజ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఉమారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, పౌర సరఫరాల మేనేజర్ మహేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ సంబంధించిన శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్17,మేజర్ న్యూస్(సూర్య): వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిడి గ్రౌండ్ వాటర్ వి.సురేష్, డిఎఫ్ఓ వీరన్న, కలెక్టరేట్ సూపరిడెంట్లు మదన్ గోపాల్, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



# మానవీయ విలువలను ప్రతిపాదిస్తూ ఆ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన మహర్షి వాల్మీకి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, అక్టోబర్ 17 ,మేజర్ న్యూస్: మానవీయ విలువలను ప్రతిపాదిస్తూ ఆ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు గురువారం మహర్షి వాల్మీకి జయంతి ని



పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, వివిధ శాఖలకు చెందిన అధికారులు , వాల్మీకి బోయ కమ్యూనిటి జిల్లా, గౌరవ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీ తదితరులు వాల్మీకి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ రామాయణం చదివి నప్పుడల్లా అందరికి ఆదికవి వాల్మీకి గుర్తుకు వస్తారన్నారు. ప్రతి ఒక్కరూ అనుసరించ వలసిన ఆదర్శ కావ్యం రామాయణమని, అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించ గలుగు తామన్నారు. రామాయణం లో మానవ విలువ లు గురించి, మనిషి ఎలా ఉండాలో తెలియచేసిన వాల్మీకి అందరికి స్ఫూర్తి దాయకమన్నారు. ప్రతీ రోజు మనం చేసే పనుల్లో మానవత దృక్పధం కలిగి ఉండాలని తెలిపారు. అలాగే చేసే ప్రతీ పనిని అంకితభావంతో చేయాలన్నారు. కార్యక్రమం లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రవీందర్ , కలెక్టరేట్ ఏఓ మన్సూర్, వాల్మీకి బోయ కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు రాజు , గౌరవ అధ్యక్షులు యాదగిరి , ఉపాధ్యక్షులు రాజు, భూపతి, జనరల్ సెక్రటరీ వెంకటేశం,వివిధ శాఖల కు చెందిన అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.



# మండల స్థాయిలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం కావాలి

## తహసీల్దార్ , ఎంపీడీఓ, ఇరిగేషన్ సంబంధిత శాఖల అధికారులు సమన్వయము గా పని చేయాలి

## ఫీల్ వెరిఫికేషన్ వేగవంతం కావాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, అక్టోబర్ 17, మేజర్ న్యూస్: భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి జిల్లాలో దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు ఎల్. ఆర్. ఎస్ ప్రక్రియ కి సంబందించిన పురోగతి పైన తహసీల్దార్, ఎంపీడీఓ, ఇరిగేషన్ సంబంధిత శాఖలకు చెందిన అధికారులతో గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు )పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూమండల స్థాయిలో ఎల్. ఆర్. ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం కావాలన్నారు. మండలానికి ఇచ్చిన యాక్షన్ ప్లాన్ ప్రకారం గా






ఎల్. ఆర్. ఎస్ ప్రక్రియ జరగాలని,ప్రతీ గ్రామ పంచాయతీ వారీగా ఎన్ని అప్లికేషన్ లు వచ్చాయి, క్షేత్ర స్థాయి పరిశీలన, తదితర పూర్తి వివరాలు అధికారులు కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, రెవిన్యూ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ సంబంధిత శాఖల అధికారులు సమన్వయము తో పని చేయాలన్నారు. అవసరమైతే మండల స్థాయిలో కూడా హెల్ప్ లైన్ పెట్టుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు ప్రతీ రోజు టెలి కాన్ఫరెన్స్ పెట్టుకొని ప్రతి రోజు ఎన్ని అప్లికేషన్ లు పూర్తి చేశారనే దాని మీద అవగాహన తెచ్చుకోవాలన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన కి దరఖాస్తు దారులు ఎవరైతే ముందుకు వస్తారో అలాంటి వారి ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ లను ముందుగా క్లియర్ చేయాలన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్ , ఎంపీడీఓ , రెవిన్యూ ఇన్స్పెక్టర్, పంచాయతీ సెక్రటరీ, ఇరిగేషన్, రెవిన్యూ శాఖలకు సంబందించిన అధికారులు సమన్వయము గా పని చేసి ప్రతీ అప్లికేషన్ ను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో కలెక్టరెట్ ఏవో మన్సూర్ , అన్ని మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పురాతన ఆలయాలను ఉపయోగం లోనికి తీసుకొని రావాలి

### జాకారం లోని శివాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 17 (మేజర్ న్యూస్): పురాతన శివాలయాన్ని ఉపయోగం లోనికి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు మండలం జాకారంలోని శివాలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయం చుట్టు ప్రక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయితి శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం స్థల హద్దులను గుర్తించి పూర్తి వివరాలను సమర్పించాలని రెవిన్యూ అధికారులను సూచించారు. గుడిని అభివృద్ధి చేయుటకు పురవస్తు శాఖ అధికారులు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ళ పల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



మొగుళ్ల పల్లి అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మొగుళ్ల పల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలతో పాటు, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను గురువారం భూపాల్ పల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పరామర్శించారు. మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం రాజు బాబాయ్ గడ్డం కొమరయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి చేశారు. అదే గ్రామంలో ముత్యాల శ్రీనివాస్ కుమారుడు బన్నీ ఇటీవల ప్రమాదవశాత్తు గాయం కావడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రంగాపూర్ గ్రామానికి చెందిన లోకంలో పోయిన మహేందర్ మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, మొగుళ్లపల్లి మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ , గడ్డం రాజు, బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆద్య హాస్పిటల్లో మొదటిసారిగా లేజర్ పైల్స్ ఆపరేషన్



స్టేషన్ ఘనపూర్,అక్టోబర్ 17,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ ప్రక్కన గల ఆద్య హాస్పిటల్లో ఆధునిక లేజర్ పరికరం ద్వారా లేజర్ పైల్స్ ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని మేనేజింగ్ డైరెక్టర్ డా.శ్రీవాణి అజయ్ కుమార్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ తమ హస్పిటల్ లో మొదటిసారిగా లేజర్ పైల్స్ ఆపరేషన్ ఆదునిక లేజర్ పరికరంతో డా.శ్రీధర్, డా. రాకేష్ అనస్థీషియా లచే నిర్వహించడం జరిగిందన్నారు.కొన్ని జిల్లా కేంద్రాలలో మాత్రమే అందుబాటులో ఉండే ఈ సౌకర్యం ఇప్పుడు తమ ఆద్య హాస్పిటల్లో కూడా కలదని పేర్కొన్నారు.వెరికోస్ వీన్స్ ( కాళ్లలో నరాలు ఉబ్బినట్టు ఉండడం), పైల్స్ కి ఈ లేజర్ విధానంతో చికిత్స చేయబడునని తెలిపారు.ఈ విధానంతో నొప్పి లేకుండా త్వరగా కోలుకొనే అవకాశం ఉంటుందన్నారు.త్వరలో లాపరిస్కోప్ ఆపరేషన్ సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.వివరాలకు 9290603960 నెంబర్ ను సంప్రదించాలని తెలియజేశారు.



## ట్రాఫిక్ నియంత్రణలో వ్యాపారస్థులు సహకరించాలి

### నగర వ్యాపారస్థులతో ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం

### వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ



వరంగల్ క్రైం , అక్టోబర్ 17, సూర్య న్యూస్: వరంగల్ నగరంలోని వాణిజ్య వ్యాపారస్తులు తమ తమ దుకాణాల ముందు పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా సహకరించాలని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ కోరారు. గురువారం ట్రాఫిక్ నిబంధనల గురించి వరంగల్ చౌరస్తా రవీంద్రనాథ్ ఠాగూర్ రోడ్డులోని దుకాణం యజమానులు, వర్కర్లు, బండి దుకాణదారులకు అవగాహన కల్పించారు. తమ తమ వ్యాపారాలు నడిచే క్రమంలో కస్టమర్లు దుకానాలకు వచ్చినప్పుడు వాహనాలు సరైన పద్ధతిలో పార్కింగ్ చేయించాలని సూచించారు. అప్పుడు రోడ్డుపై వెళ్లే వాహన దారులకు ఇబ్బందులు ఉండవని ట్రాఫిక్ నిలవకుండా ఉంటూందని అన్నారు. ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాల్లో కొనుగోలు దారులు వస్తారు కావున బైక్ పార్కింగ్ కొరకు ప్రత్యేక చొరవ తీసుకొని నిర్ధారించిన రెడ్ లైన్ లోపల పార్కింగ్ చేయించాలని అన్నారు. ఎవరైనా వాహనదారులు ఎర్ర గీత దాటి రోడ్డుపై పార్కింగ్ చేస్తే వాహన దారునితో పాటు వ్యారస్థులపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## మాజీ సర్పంచ్ అనిల్ ను పరామర్శించిన చల్లా



గీసుగొండ అక్టోబర్ 17వెంజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బొడ్డుచింతలపల్లి మాజీ సర్పంచ్ కేదాసి అనిల్ కు హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ కాగా గురువారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాస్పిటల్ కు వెల్లి పరామర్శించారు.ఈ సందర్భంగా సర్జరీ చేసిన వైద్యులు డాక్టర్ నాగేశ్వర్ రావుతో చల్లా ధర్మారెడ్డి మాట్లాడి అనిల్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## 62 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ



చెన్నారావుపేట అక్టోబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని కోనాపురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు షూస్, సాక్సులను పంపిణీ చేశారు. చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, పాలకవర్గ సభ్యుల సహాయంతో మొత్తం 62 మంది విద్యార్థులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు షూస్, సాక్సులను అందించడానికి కృషి చేసిన ఎడ్ల నారాయణరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, పాలకవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాణాపురం రాజేందర్ రెడ్డి, కళ్లెపు రవి, ఎడ్ల మధుసూదన్ రెడ్డి, చిలువేరు చిరంజీవి, కర్రె రమేష్, ఆవుల రాజేందర్, నాగనబోయిన నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుండి పత్తి కొనుగోళ్లు ప్రారంభం

### పత్తి సగటు నాణ్యత ప్రమాణాలు తప్పకుండ కలిగి ఉండాలి

### కొనుగోలు చెల్లింపులకి ఆధార్ అనుసంధానం

### రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సేవలకై అందుబాటులో

### 8897281111 వాట్సాప్ నెంబర్

### జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా



జనగామ అర్బన్, అక్టోబర్ 17, మేజర్ న్యూస్: నేటి నుంచి పత్తి కొనుగోలు జరిగేలా అధికారులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోలు సంబంధించి గురువారం మినీ కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లా వ్యాప్తంగా 1,25,925 ఎకరాల్లో పత్తి సాగు చేయగా, 1,00,740.55 టన్నుల దిగుబడి అంచనా వేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు తగ్గట్టు గా సజావుగా కొనుగోలు జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పత్తి కొనుగోలు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 10 జిన్నింగ్ మిల్లులో ఈనెల 18 నుండి సి.సి.ఐ. ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం గా కొనుగోలు ప్రారంభమవుతుందన్నారు . రైతులందరూ 8 శాతానికి పత్తి తేమ ఉండేలాగా చూసుకొని తీసుక వచ్చి మద్దతు ధర రూ. 7,521/- పొందాలని తెలిపారు.8 శాతం నుండి తేమ శాతం పెరిగిన ప్రతి ఒక్క శాతానికి ఒక శాతం చొప్పున ధర తగ్గుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించి సరైన తేమ శాతంతో పత్తిని తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈసారి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన వాట్సాప్ చాట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.88972 81111 నెంబర్ ను మొబైల్లో సేవ్ చేసుకొని జిజీ అని టైప్ చేయడం ద్వారా కాటన్ అమ్మకం, అర్హత, తక్పట్టి వివరాలు, చెల్లింపు స్థితి, సీసీఐ సెంటర్లో వేచి ఉండే సమయం వంటి వివరాల్లో తెలుసుకోవచ్చన్నారు.సీసీఐకి పత్తి అమ్ముకోవాలంటే ఆధార్ ప్రామాణికత అనేది తప్పనిసరి అని ఆధార్ ప్రామాణికత ఉండే విధంగా ముందుగానే సరిచూసుకొని రావాలని తెలిపారు.పత్తి కొనుగోలు చెల్లింపులను ఆధార్ తో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయడం జరుగుతుందని చెప్పారు. రైతులు తమ ఆధార్ కు అనుసంధానమైనటువంటి బ్యాంకు ఖాతా యాక్టివ్ గా ఉండేలా చూసుకోవాలన్నారు. తూనికలు, కొలతలు శాఖ అధికారులు జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి సరిగా ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకునేలా అగ్నిమాపక శాఖ అధికారి విజిట్ చేసి సూచనలు చేయాలన్నారు.జిన్నింగ్ మిల్లులలో రైతులకు కనీస మౌలిక వసతులైన తాగునీరు, నీడ వంటి సదుపాయాలను కచ్చితంగా కల్పించాలని ఆదేశించారు.జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు జరిపేటప్పుడు టోకెన్ సిస్టం అమలు చేసి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్,జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ వేణు మాధవ్, జిల్లా రవాణా శాఖ అధికారి s అ ఖలీల్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీరాములు, సీసీఐ అధికారులు నర్సి రెడ్డి, తిరుపతి రెడ్డి, ఏఎంసి సెక్రటరీ లు, జీన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

## బకాయిల విడుదలకు కృషి చేయండి

### ఎమ్మెల్యే దొంతి ని కలిసిన అధ్యాపకుల బృందం

నర్సంపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య):గత మూడు సంవత్సరాల నుంచి ఉన్న కళాశాల ఫీజు బకాయిలను లను వెంటనే విడుదలయ్యే విధంగా కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి ప్రైవేట్ అధ్యాపకుల నాయకులు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఫీజు బకాయిలను వెంటనే విడుదలయ్యే విధంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని కలిసి ప్రైవేట్ కళాశాలల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులు జీజుల సాగర్, గోగుల ప్రభాకర్ రెడ్డి, మోర్తాల రాంరాజ్, బోనగాని రవీందర్, తిరుపతి , రాజేష్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# భారతీయ సంస్కృతి, సాహిత్యంలో ప్రముఖ వ్యక్తి వాల్మీకి : ఎమ్మెల్యే గండ్ర

### వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు. మహర్షి వాల్మీకి జయంతి పురస్కరించుకొని గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల



సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వాల్మీకి, ప్రాచీన భారతీయ సంస్క ృతి, సాహిత్యంలో ప్రముఖ వ్యక్తి అని అన్నారు. రామాయణం వంటి మహా కావ్యాన్ని రచించి, సామాన్య



ప్రజలకు నైతికత, ధర్మం, మరియు జీవన సారాన్ని నేర్పించారని అన్నారు. వాల్మీకి జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మహర్షి వాల్మీకి యొక్క సందేశాలు సమాజాన్ని సద్గుణ మార్గంలో నడిపే విధంగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కడియం ను విమర్శించే స్థాయి రాజయ్యకు లేదు

## రాపోలు రామ్మూర్తి

రఘునాథపల్లి అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య:-నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం పరితపించే వ్యక్తి కడియం శ్రీహరి ఆయనను విమర్శించే నైతికత, స్థాయి తాటికొండ రాజయ్యకు లేదని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపోలు రామ్మూర్తి అన్నారు. గురువారం ఆయన కంచనపల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ గతంలో తాటికొండ రాజయ్య ఉపముఖ్యమంత్రిగా ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి శూన్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విద్యుత్తు సరఫరా, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు కాంగ్రెస్ పార్టీ నాయకుల వద్దకు చెప్పులు అరిగేలా తిరిగింది నిజం కాదా అని దుయ్యబట్టారు. నీ నైజం తెలిసే పార్టీలో చేర్చుకోలేదని అన్నారు.ప్రజా ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పైన నీవు చేసిన ఆరోపణలు మిడిమిడి జ్ఞానంతో చేసినవిగా భావిస్తూ జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే నిన్ను ఓడగొట్టడానికి పాత కొత్త కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని, మాలో



సమస్యలు ఉంటే అధిష్ఠానం వద్ద తేల్చుకుంటామని కానీ ఎన్నికల వరకు ఒకటవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు తుమ్మ విజయమేరి జోజిరెడ్డి, మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి మనోహర్ పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారానే ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేయాలి

## బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు

పర్వతగిరి ( అక్టోబర్ 17 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని అన్ని గ్రా మాల్లో ఇందిరమ్మ కమిటీ ఎంపికలో గ్రామ సభల్లో నిజమైన లబ్ధిదారు లను ఎంపిక చేయాలని బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎంపీడీవో శంకర్ నాయక్ ఎమ్మార్వో వెంకటస్వామి కి వినతి పత్రం గురువారం అందజేశారు.



గతంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించి అనేక అక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్పడ్డారని. ఇప్పుడు కూడా కాంగ్రెస్ నాయకులను కమిటీలో చేర్చి పాత పరిస్థితే తీసుకురావొద్దని అన్నారు. ఈ సందర్భంగా మండల బిఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ళ , గ్రామ సభల్లో ప్రజల సమక్షంలో కమిటీలను ఏర్పాటుచేయాలి లేదంటే బీఆర్ఎస్ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు.ఇందిరమ్మ కమిటీల్లో కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని మాత్రమే ప్రతిపా దిస్తున్నారని, నిబంధనలను పట్టించుకోవడం లేదని ప్రస్తుతం వేసిన ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి కొత్త కమిటీలు వేయాలని డిమాండ్ చేసారు .ఈ కార్య క్రమంలో మాజీ యంపిపి కమలా పంతులు, రైతు బంధు మండల కోర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్. మాజీ సర్పంచ్ చింతల్లపట్ల మాలతి సోమేశ్వరరావు, మాజీ యంపిటిసిలు మాడుగుల రాజు,మోహన్ రావు,మల్లయ్య, ఎస్కే షబ్బీర్ అలీ. మాజీ సర్పంచ్లు ఆమడగాని రాజు. వర్కాల రమేష్. కొంకపాక రాజు. దండు అశోక్. పట్టణ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న. గడ్డి యాకయ్య. దర్శోజు దేవేందర్. రంగు కుమార్, సముద్రాల రాజయ్య.మండల మహిళా నాయకురాలు బరిగల విజయ, పిటల రాజు. చిరుత విజయ్. దొమ్మటి రాజు.సోషల్ మీడియా మండల కన్వీనర్ బోట్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# ఓంకార్ స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు నిర్మించాలి

## సామాజిక ఉద్యమ నాయకులు సోమ రాంమూర్తి

గీసుగొండ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : భూస్వాముల శక్తుల ఆగడాలపై మడమ తిప్పని పోరాటం సాగించి,ఆ పోరాటంలో భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచడంలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకుడు కామ్రేడ్ ఓంకార్ అని సోమ రాంమూర్తి అన్నారు.తెలంగాణ రైతు సంఘం కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా రైతు సంఘం కార్యాలయం అబ్బని కుంటలో కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్16వ వర్ధంతి సందర్భంగా ఓంకార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సోమ రాంమూర్తి మాట్లాడుతూ ఓంకార్ తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొని,భూస్వాముల వ్యవసాయ భూములను ఆక్రమించుకొని కూలీలకు వేల ఎకరాలు పంచి ఇచ్చారని అన్నారు.దేశ ప్రజలకు ఆహారాన్ని అందించే విధంగా భూములకు కరెంటు సౌకర్యాలు ఏర్పాటు చేసి మూడు పంటలు పండే విధంగా రైతులకు అవగాహన కల్పించి,పంటలు పండించి దేశ ప్రజలకు ఆహారాన్ని ఈరోజు వరకు అందిస్తున్నారంటే ఓంకార్ చలువే నని పేర్కొన్నారు.అలాంటి భూములను రైతుల నుండి లాక్కొని బడా పెట్టుబడుదారి కంపెనీలకు అప్పజెప్పే విధంగా ఇప్పటి ప్రభుత్వాలు చూస్తున్నాయని ఆరోపించారు.భూములు రైతుల చేతిలోనే ఉండాలంటే ఓంకార్ చూపిన రైతాంగ పోరాట ఉద్యమాన్ని మరోసారి రైతుల భూములు కాపాడుకునే విధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓంకార్ ఆదివాసుల హక్కుల కొరకు అటవీ భూములు సేద్యం చేస్తున్న రైతులకు ఇచ్చే హక్కు పత్రాల కొరకు ఏజెన్సీ ఏరియాలోని రైతాంగాన్ని ఐక్యత పరుస్తూ చట్టసభలో వీరి సమస్యను పరిష్కరించే విధంగా కృషిచేసారని అన్నారు.రైతుల భూమికి




కరెంటు సౌకర్యాన్ని ఏర్పాటు చేపించడం, ఆదివాసులకు స్వయం ప్రతిపదిక పాలన అందించే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేకమైన రైతుల సమస్యలు పరిష్కరించిన గొప్ప నాయకుడు ఓంకార్ అని కొనియాడారు.రైతాంగాన్ని ఐక్యత చేస్తూ ప్రధానమైన పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి అంశాలరెడ్డి ,జిల్లా కోశాధికారి సిరుల రవీందర్, ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐతం నాగేష్,తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మోకిడ పేరయ్య,పుచ్చకాయల బుచ్చిరెడ్డి, గుండె కక్ర రాజేశ్వరరావు, లాడేమోహన్ రావు సోమి డి సాంబయ్య, కత్తి సుధాకర్, సముద్రాల బిక్షపతి, పొలబోయిన పైడి ,రాయపురం కొమురయ్య, రవీందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు టీకాలు, నట్టల నివారణ మాత్రలను వేయించాలి

## ఉప్పరపల్లి పశువైద్యాధికారిని రాధిక



చెన్నారావుపేట అక్టోబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): పశువులకు గాలి కుంటు టీకాలు, నట్టల నివారణ మాత్రలను వేయించాలని ఉప్పరపల్లి పశువైద్యాధికారిని రాధిక అన్నారు. గురువారం మండలంలోని కోనాపు రం గ్రామంలో వర్గం ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలు, నట్టల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. సుమారు 100 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. గ్రామాలలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాలమిత్ర ప్రసాద్, పశువైద్య సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బావుల్లో బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్



చెన్నారావుపేట అక్టోబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చేరాలు మంచినీటి బావుల్లో బ్లీచింగ్ పౌడర్ ను చల్లించి క్లోరినేషన్ చేయించారు. గురువారం గ్రామంలోని హర్యానాయక్ తండాలో ఉన్న రెండు మంచినీటి బావులు, కట్టయ్య పల్లె లో ఉన్న ఒక మంచినీటి బావిలో గ్రామపంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ ను చల్లించి క్లోరినేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కారోబార్ కరెడ్ల రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది బోనగిరి కొమ్మాలు, మేడి ఎల్లగౌడ్, గుగులోతు భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలి



చెన్నారావుపేట అక్టోబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని పిఆర్ టియు టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి అన్నారు. ఇటీవల బదిలీల పై అమీనాబాద్ మోడల్ స్కూల్ కు వచ్చిన ఉపాధ్యాయులను పిఆర్ టి యు టి ఎస్ చెన్నారావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు . అనంతరం వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును నమోదు చేసుకుని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న పి ఆర్ టి యు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఓటరు నమోదు దరఖాస్తు పత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల శాఖ అధ్యక్షులు పూజారి సురేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భానోత్ వెంకన్న, నల్లబెల్లి మండల శాఖ అధ్యక్షులు నకిరెడ్డి మహేందర్ రెడ్డి, బానోత్ కృష్ణ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు గుంటి సురేష్ ,సుధాకర్ రెడ్డి, రాజు, పిట్టల అర్జున్ కుమార్, రవి కుమార్, రవి ప్రసాద్, రవి, మహేందర్ ,పులి రాము, షరీఫ్, మీనా కుమారి ,రాజేంద్రప్రసాద్, యాకయ్య ,సాయిబాబా , మౌలాల్, మంజుల, యాకూబ్, జగదీష్ లు పాల్గొని ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తెలంగాణ బిసి ప్రజా సంఘం సంగెం మండల అధ్యక్షులుగా వేల్పుల అనిల్ యాదవ్



సంగెం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ బిసి ప్రజా సంఘం సంగెం మండల అధ్యక్షులుగా వేల్పుల అనిల్ యాదవ్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజా సంఘం అధ్యక్షులు నాయిని భరత్ గురువారం రోజున నియామక పత్రం అందజేశారు.వరంగల్ లో తెలంగాణ బీసీ ప్రజా సం ఘం ఆధ్వర్యంలో సమా వేశం నిర్వహించారు.వరంగల్ జిల్లా తెలంగాణ ప్రజా సంఘం అధ్యక్షులు దయ్యాలా ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర బీసీ ప్రజా సంఘం అధ్యక్షులు నాయిని భరత్ హాజరయ్యారు.సంగెం మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వేల్పుల అనిల్ యాదవ్ ను సంగెం మండల తెలంగాణ బిసి ప్రజా సంఘం అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా వేల్పుల అనిల్ యాదవ్ మాట్లాడుతూ...నా పై నమ్మకం ఉంచి మండల అధ్యక్షులుగా నియమించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో బిసి ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య,రాష్ట్ర సెక్రటరీ వాసం సురేష్,రాష్ట్ర మహిళా కార్యదర్శి చిత్తారీ రజిత,వరంగల్ భూపాలపల్లి జిల్లాల అధ్యక్షులు దయ్యాలా ప్రభాకర్, చిత్తారి సంజీవ,జిల్లా మహిళా కార్యదర్శి మేడిపల్లి శ్రీలత, సిటీ అధ్యక్షులు గోగ్గాల సాంబయ్య, బిసి నాయకులు మాడిశెట్టి చంధు,తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం




### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధ అక్టోబర్17 మేజర్ న్యూస్(సూర్య): వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనేది జన మేరిగిన సత్యం అన్నారు.అలాగే వాల్మీకి జీవితం కూడ అలాంటిది అని అన్నారు.మనం మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని అన్నారు.అందరికీ అనుసరణీయం అయిన రామాయణం రచించిన ఆది కవి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన చుట్టూ పుట్ట పెరిగినా తన దీక్షను,తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడని తెలిపారు.జ్ఞానం ఎవరో ఒకరి సొత్తు కాదని,కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని,అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని కలెక్టర్ అన్నారు.వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ అధికారి పుష్పలత,జెడ్పీ సీఈఓ రామిరెడ్డి,జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి,జయంతి, ఇతర జిల్లా అధికారులు,వాల్మీకి సంఘం నాయకులు సాంబశివరావు,ఐలయ్య కలెక్టరేట్ పర్యవేక్షకులు రమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో వేగం పెంచాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ అక్టోబర్17 (సూర్య ప్రతినిధి) హనుమకొండ జిల్లా పరిధిలో చేపట్టిన ఎల్ఆర్ఎస్ దరఖాస్థుల ధ్రువీకరణ ప్రక్రియలో ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, కుడా పరిధిలోని వివిధ అభివృద్ధి పనులపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, కుడా, టౌన్ ప్లానింగ్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్థుల ధ్రువీకరణ ప్రక్రియ, కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎక్కడైతే చెరువులు, కుంటలు ఉన్నచోట్లా రెవెన్యూ, సాగునీటి పారుదల శాఖల అధికారులు కూడా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియలో పాల్గొనాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్థుల ధ్రువీకరణ ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలలో డీపీవో చర్యలు చేపట్టాలన్నారు. విస్తీర్ణం ప్రకారం చెరువులు, కుంటలకు సంబంధించిన భూములకు హద్దులను ఏర్పాటు చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలో చేపట్టనున్న జంక్షన్, సుందరీకరణ పనులకు సంబంధించిన వివిధ అంశాలను కుడా, ఆర్టీసీ అధికారులతో చర్చించారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, డీపీవో లక్ష్మి రమాకాంత్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ నోడల్ అధికారి శంకర్ కుమార్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఇంచార్జి సీపీవో రవీందర్ రాడెకర్, ఈఈ రాజయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలి



## మండల కళా ఉత్సవ పోటీల కన్వీనర్ మనుపాటి పాపమ్మ

చెన్నారావుపేట అక్టోబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని మండల కళా ఉత్సవ పోటీల కన్వీనర్మనుపాటి పాపమ్మ అన్నారు. గురువారం మండల స్థాయి కళా ఉత్సవ పోటీలను జల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని హైస్కూల్ పాఠశాలల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కళా ఉత్సవ పోటీలలో వోకల్ మ్యూజిక్, డాన్స్, విజువల్ ఆర్ట్స్, ఇన్స్ట్రుమెంతల్ మ్యూజిక్, ట్రేడిషనల్ స్టోరీ టెల్లింగ్ తదితర విభాగాలలో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోటీల కన్వీనర్ పాపమ్మ మాట్లాడారు.ఈ పోటీల్లో విద్యార్థులను తప్పకుండా పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ పోటీల వలన విద్యార్థులలో సృజనాత్మక శక్తితో పాటు విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులలో బిడియం కూడా పోతుందని విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి కళా ఉత్సవ పోటీలలో తప్పకుండా పాల్గొనే విధంగా చేయాలని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో సాంస్కృతిక, క్రీడా, యోగ,వైజ్ఞానిక రంగాలలో ముందుండాలని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు నేడు 18 శుక్రవారం రోజున వరంగల్ లోని బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని తెలిపారు.ఈ



కార్యక్రమంలో జల్లి హైస్కూల్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పుల్లూరి జగన్మోహన్, పాపయ్యపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెల్లి ప్రభాకర్ రావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తేజావత్ జయ, పోలెపల్లి రవి, అనుపమ, ఎర్ర రవీందర్, శశిధర్, సంతోష్ కుమార్, భిక్షపతి, తేజస్విని, పల్లవి, స్వప్న, రోజా, మాధవి, సరిత, శైలజ, శ్రీనివాస్, ఎంఆర్సి సిబ్బంది స్వప్న, అశోక్, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నియామక పత్రం పొందిన ఉపాధ్యాయులు విధుల్లో చేరిక



పర్వతగిరి (అక్టోబర్ 17 )సూర్యా న్యూస్: ఇటీవల నియామక పత్రాలు పొందిన ఉపాధ్యాయులు గురువారం రోజు విధుల్లో చేరినట్లుగా పర్వతగిరి మండలం విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. పర్వతగిరి మండలానికి 15 మంది నూతన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎంపిక చేయబడ్డారని అందులో 14 మంది ఈరోజు విధుల్లో చేరినట్లుగా తెలిపారు. సంబంధిత పత్రాలను సమర్పించుటకు మండల విద్యా వనరుల కేంద్రానికి విచ్చేసిన ఉపాధ్యాయులను ఉద్దేశించి యంఈఓ లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఉజ్వలమైన భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందని, అందరూ అంకిత భావం తో పనిచేస్తూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్సి సిబ్బంది శిల్ప, జయరాజ్ మరియు సీఆర్పిలు ప్రవీణ్ రజిత శ్రీనివాస్ సుధ సంధ్య లోకేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బిజెపి నాయకుల పరామర్శ



పర్వతగిరి (అక్టోబర్ 17 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని దౌలతనగర్ గ్రామానికి చెందిన వడ్డే నాగరాజు తల్లి వడ్డే యాక లక్ష్మి ఇటీవల అనారోగ్య కారణాల వల్ల చనిపోయినారు. వారి కుటుంబాన్ని వరంగల్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబానికి అండగా ఉంటానని మాట ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు చీమల బిక్షపతి, ఎస్సీ మోర్చా వర్ధన్నపేట కన్వీనర్ బొట్ల మధు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓసి త్రీ ఉద్యోగులకు యూనిఫాంల పంపిణి




గణపురం అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగులకు నూతనంగా సంస్థ ఏర్పాటు చేసిన యూనిఫాం లను గురువారం మేనేజర్ లు భాను ప్రసాద్ రాంబాబులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మేనేజర్ భానుప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యోగులు నైలాన్ టీషర్టులు ధరించడం మానేసి, నూతన యూనిఫాం ధరించడం ద్వారా ప్రమాణాలను పాటించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ స్థాయి యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులు,ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలి

### జనగామ రూరల్ సీఐ ఎ. శ్రీనివాస్ రెడ్డి



రఘునాథపల్లి అక్టోబర్ 17 సూర్య న్యూస్: ప్రజలు అపరిచిత వ్యక్తులు కానీ ఫోన్ కాల్స్ కానీ మెసేజుల పట్ల జాగ్రత్త వహించాలని ఎవరైన అనుమానితులు మీ చుట్టు పక్కల సంచరించి నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గురువారం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు వద్ద ఆయన వినియోగదారులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసి మాట్లాడుతూ ఎవరైనా బ్యాంకుకు వచ్చి డబ్బులు డ్రా చేసి వాటిని తీసుకుని వెళుతున్న క్రమంలో అపరిచిత వ్యక్తులు మీతో పాటు ప్రయాణించి మీ యొక్క దృష్టిని మరల్చి డబ్బులను దొంగతనం చేయుచున్నారు కావున ప్రజలు బ్యాంకులకు వెళ్లినప్పుడు మరియు నగదు తీసుకు వెళుతున్నప్పుడు చుట్టుపక్కల ఎవరైనా అపరిచిత వ్యక్తులు మిమ్మల్ని గమనిస్తున్నట్లు అనిపించినట్లయితే వెంటనే డయల్ 100 కు గాని లేదా స్థానిక పోలీస్ స్టేషన్, ఎస్సై కి గాని ఫోన్ చేసి సమాచారం అందించగలరని తెలియజేశారు.అలాగే మీ మొబైల్ కి వచ్చే అపరిచిత కాల్స్ కానీ మెసేజ్లకు గాని స్పందించవద్దని ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి అడుగుతే చెప్పవద్దని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సై దూదిమెట్ల నరేష్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ జి. మైనా మరియు బ్యాంక్ సిబ్బంది వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ



పర్వతగిరి (అక్టోబర్ 17) సూర్య న్యూస్: పర్వతగిరి మండలానికి చెందిన రావూరు గ్రామస్తులు గొలుసుల దీనిబందు అనారోగ్యంతో వరంగల్లోని ప్రవేట్ హాస్పిటల్ శ్రీ చక్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు ఆ విషయం తెలుసుకున్న పర్వతగిరి మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ హాస్పిటల్కు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ తో మాట్లాడి తెలుసుకున్నారు గొలుసుల దిన బంధు తండ్రి వెంకన్న కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్నారు వారికి వారి కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో తురకల సోమవారంమాజీ ఎంపిటిసి మహమ్మద్ అలీ రావూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు అబర్ల రవి గుగులోతు తండా గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు చందు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ బావిలో చెత్తా, చెదారం, పాకురును తొలగించిన అధికారులు

### బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది

### 'సూర్య' కథనానికి స్పందన

చెన్నారావుపేట అక్టోబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): గ్రామపంచాయతీ బావిలో చెత్తా, చెదారం, పాకురును గ్రామపంచాయతీ అధికారురులు తొలగించారు. గురువారం 'సూర్య' దినపత్రికలో గ్రామపంచాయతీ బావిలో కలుషితమవుతున్న తాగునీరు... అని వచ్చిన కథనానికి మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి కాట రంజిత్ కుమార్ లు వెంటనే





స్పందించారు. గ్రామపంచాయతీ సిబ్బంది వెంకటేష్, సాంబయ్యా, రమేష్, సురేందర్, కృష్ణ, శ్రీనివాస్ లతో గ్రామపంచాయతీ బావి చుట్టూ ఉన్న పిచ్చి చెట్లను తొలగింపజేశారు. అలాగే బావిలో పేరుకుపోయిన చెత్తా, చెదారం తో పాటు పాకురును బయటకి తొలగించారు. అనంతరం బ్లీచింగ్ పౌడర్ తో బావిలోని నీటిని క్లోరినేషన్ చేశారు. పైప్ లైన్ లీకేజీలు ఉన్నచోట మరమ్మత్తులు చేయించి నల్లాల ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించినట్లు మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి కాట రంజిత్ కుమార్ లు తెలిపారు.



## నూతన వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏ కరుణాకర్ రెడ్డి



జఫర్ గడ్, అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మండల వ్యవసాయ అధికారుల పోస్టులను భర్తీ చేయడంతో జఫర్గడ్ మండల నూతన వ్యవసాయ అధికారిగా ఏ కరుణాకర్ రెడ్డి గురువారం వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇంచార్జ్ వ్యవసాయ అధికారి చందర్ కుమార్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు, రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన తనను సంప్రదించవచ్చు అని ఆయన సూచించారు. వ్యవసాయ అధికారులను కలిసిన ఎరువుల షాపుల యజమానులునూతన వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్ రెడ్డిని మండలంలోని వివిధ గ్రామాల ఎరువుల డిపోల యజమానులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. దొడ్డ రాజ్ కుమార్, అంచురి శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

## ఆటోలో మర్చిపోయిన నగదును అప్పగించిన ఆటో డ్రైవర్

### నిజాయితీ చాటుకున్న డ్రైవర్ రాకేష్ ను అభినందించిన తోటి డ్రైవర్లు, గ్రామస్తులు



చెన్నారావుపేట అక్టోబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): పాపయ్య పేట గ్రామానికి చెందిన నూనె రాకేష్ ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. అందులో భాగంగా గురువారం మరాటి కట్టమ్మ తన ఆటోలో ప్రయాణిస్తూ తన హ్యాండ్ బ్యాగ్ ను మర్చిపోయింది. అందులో రూ.6వేల నగదు, విలువైన కొన్ని డాక్యుమెంట్లు ఉన్నాయి. గమనించిన రాకేష్ ఆమె ఇంటికి వెళ్ళి వాటిని తిరిగి అప్పగించాడు. తోటి ఆటో డ్రైవర్లు ముత్యాల సారంగం, స్వామి, గ్రామస్తులు నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ రాకేష్ ను అభినందించారు.

### పుట్టినరోజు వేడుక లకు హాజరైన మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



గోవిందరావుపేట, అక్టోబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన మేడిపల్లి వేణు కుమారుడి పుట్టినరోజు వేడుకలకు గురువారం మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి జగదీష్ దంపతులు హాజరయ్యారు. ఈ వేడుకలో మండల కమిటీ అధ్యక్షులు లకావత్ నరసింగ నాయక్ , ఉపాధ్యక్షులు చుక్కగట్టయ్యా, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నాం పూర్ణచందర్, భూ రెడ్డి మధు, బైకని ఓదెలు, సత్తు భద్రయ్య, కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బుల సమ్మన్న, కొంపెల్లి కృష్ణారెడ్డి, గూడూరు శీను, గోద కనుకయ్య, మేడిపల్లి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలకు న్యాయం చేయాలి

జఫర్ గడ్, అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: గత పదిహేనుగా అధికారం లేకున్నా ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో తీరం అన్యాయం జరుగుతుందని కనీసం ఇందిరమ్మ ఇండ్ల కోసం నియమించిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో కూడా తమకు తెలియకుండానే వేశారని మాజీ జెడ్పిటిసి సదయ్య గౌడ్ అన్నారు. వెంటనే ఇందిరమ్మ కమిటీలు రద్దుచేసి నూతన కమిటీలను నియమించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులను 10 ఏళ్లకు కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో గెలిచినటువంటి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్ ఎన్నికలలో అందరం ముందుండి కడియం కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ వాదుల కృషి మరిచిపోయి పదేళ్ల అధికారంలో ఉండి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి నిన్న మొన్న వచ్చినటువంటి నాయకులకు కార్యకర్తలకు అవకాశాలు కల్పించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారిని మరియు స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీమతి సింగపురం ఇందిరను వారు కోరారు. అవసరమనుకుంటే అమర నిరాహార దీక్ష చేపడతానని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ తాటికాయాల శరత్ బాబు , నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ రడపాక రాజ్ కుమార్,మండల సీనియర్ నాయకులు బానోతు లచ్చిరాం, గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు బిక్షపతి, ఓరుగంటి రాజు,కైరీక మల్లయ్యా, మాజీ ఉప సర్పంచ్ నంచర్ల లేత యాదగిరి, తిరుపతి,మర్రి రమేష్,ఉల్లి శివరాజ్,కుక్కల ఎల్లయ్యా ,యువజన కాంగ్రెస్ నాయకులు సుమన్,రాజు, రాజేందర్ , బాస్కర్, అఖిల్,యజాస్,బాబు,ఎల్లయ్యా, నర్సయ్యా, బాస్కర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 50 పాఠశాలలకు లైబ్రరీ బుక్స్ పంపిణీ చేయడం




వెంకటాపురం నూగూరు అక్టోబర్17 సూర్య మేజర్ న్యూస్ : బాల రక్షా భారత్ స్వచ్ఛంద సంస్థ వారు ప్యూర్ ప్లే వారి ఆర్థిక సహకారంతో ములుగు జిల్లాలోని ఎంపిక చేయబడిన 50 పాఠశాలలకు లైబ్రరీ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం మండలంలోని జడ్పీ ఎస్ ఎస్ వెంకటాపురం పాఠశాలలో100 లైబ్రరీ బుక్స్ డస్ట్ బిన్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ జి వి వి సత్యనారాయణ మాట్లాడుతూ లైబ్రరీ బుక్స్ పిల్లలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నాయని పిల్లలు దాన్ని సద్వి నియోగం చేసుకుంటారని లైబ్రరీ బుక్స్ తమ పాఠశాల తో పాటు మండలంలోని 9 ఎంపిక చేసిన పాఠశాలలో అందజేసినందుకు బాల రక్షభారత్ వారికి కృతజ్ఞతలు తెలిపారు . బాల రక్షా భారత్ ఏ ఎస్ ఎఫ్ శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లల్లో పఠన నైపుణ్యాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,రాందేవ్ ,వెంకటేష్ ,బిక్షమని, నాగమని రామకోటి, ప్రదీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గట్టమ్మ దేవాలయం వద్ద ఘనంగా ఆదివాసీ కొమురం భీం 86వ వర్ధంతి వేడుకలు



### ఆదివాసుల సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపాలి
### ఆదివాసీ నాయకపొడు ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 17 (మేజర్ న్యూస్): ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివాసీల పోరాటాల యోధుడు కొమురం భీం 86 వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ అనే నినాదాలతో ఆదివాసులను ఏకం చేసి స్వయంపాలన కొరకు పోరాటం చేసిన యోధుడు గొండ్ జాతి ముద్దుబిడ్డ కొమురం భీం అని అన్నారు. బ్రిటిష్ కాలంలో తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన యోధుడు కొమరం భీమ్ అని అన్నారు. భారతదేశంలో పది శాతం ఆదివాసి జనాభాకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సక్రమంగా నిర్వహిస్తే అభివృద్ధిలో ఆదివాసులు ముందు ఉంటారని అన్నారు. కానీ ఐటీడీఏ ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసుల హక్కులు నిర్వీర్యమై ఆదివాసుల బతుకులు ఎండిపోతున్నాయని అన్నారు. పేరుకు గిరిజనుల తప్ప మా యొక్క లబ్ధిలను గిరిజనేతరులు ఏజెన్సీ గ్రామాలలో పడి దోచుకుంటున్నారని అన్నారు. ఇంకా ఎన్ని సంవత్సరాలు మాపై దాడులు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గడిచిన 76 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఏ ఆదివాసి గిరిజన ప్రాంతాలకు సరైన అభివృద్ధి లేక విచ్చలవిడిగా అధికారులు పాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటిడిఏ ప్రాంతంలో ఉన్న



ఆదివాసి ప్రజలు జీవన విధానాలు ఐటిడిఏ అధికారులు పట్టించుకోలేకపోతున్నారని అన్నారు. శాశ్వత పరిష్కారాలకు అధికారులు పరిష్కారం చేయలేక పోతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, జిల్లా నాయకులు అన్నవరం రవికాంత్, నరేష్, లక్కీ, ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం జిల్లా నాయకులు కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, ఆరిగెల సమ్మయ్య, ఆకుల మొగిలి, ఆకుల రాజు, ఆకుల రఘు, చిర్రా ముకేష్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్17,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయబ్ తహసిల్దార్ సంధ్యారాణి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీటీ సంధ్యారాణి మాట్లాడుతూ వాల్మీకి సంస్కృతసాహిత్యంలో పేరెన్నికగల కవి అని అన్నారు.రామాయణాన్ని రచించిన ఈయనను సంస్కృత భాషకు ఆది కవిగా గుర్తిస్తారని తెలిపారు.వాల్మీకి శ్లోకమనే ప్రక్రీయనుక నుగొన్నాడని ప్రచేతనుని పుత్రుడు కాబట్టి అతడు ప్రచేతనుడుగా ప్రసిద్ధి చెందాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డీటీ సదానందం, జూనియర్ అసిస్టెంట్ దేవేందర్,సుమలత,టైపిస్టు సుష్మ, దయాకర్ రికార్డు అసిస్టెంట్ పాలేపు శ్రీనివాస్,బాలరాజు,వీఆర్ ఏ లు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



మరిపెడ,అక్టోబర్ 17,మేజర్ న్యూస్(సూర్య):గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు చేసి బెల్లం పానకం ను ధ్వంసం చేశారు.మరిపెడ మండలంలోని గాలివారి గూడెం గ్రామ శివారు లోని టిలావత్ తండా లో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఆదేశాల మేరకు మరిపెడ, ఎస్త్సలు సతీష్,సంతోష్ లఆధ్వర్యంలో తండాలలో గురువారం దాడులు చేశారు. 300 లీటర్లు బెల్లం పానకం ధ్యంసం చేసి,4గురు వ్యక్తులు నుండి 20 లీటర్లు గుడుంబా సీజ్ చేసి 4 వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్త్సు సతీష్ మాట్లాడుతూ గుడుంబా తయారీ దారులను బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు.ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి పరామర్శ



టేకుమట్ల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కొండ్ర తిరుపతి ఇటీవల ప్రమాదానికి గురై ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న వి సి కె యూత్ జిల్లా అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ పండ్లు అందజేసి పరామర్శించారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని, ప్రమాద బాధితుడు తిరుపతికి మనోధైర్యాన్ని కల్పించి ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని వి సి కె యూత్ జిల్లా అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ తెలిపారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల ఇన్చార్జి రామ రామచందర్ మాదిగ గ్రామపంచాయతీ కారోబార్ మేకల అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది ఎరివెళ్లి రమణయ్య, గ్రామ యువ నాయకులు కొల్గూరి నాగరాజు, రామ్ కృష్ణ కుమార్, నరేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

### సిపిఎం జిల్లాకార్యదర్శి కామ్రేడ్ సీహెచ్ రంగయ్య

ఖానాపూరం అక్టోబర్ 17,సూర్య మేజర్ న్యూస్ : అశోక్ నగర్ గ్రామ శాఖా మహాసభలు గ్రామ కార్యదర్శి కామ్రేడ్ కుదురుపాక రాములు అధ్యక్షతన ఈరోజు అశోక్ నగర్ గ్రామంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సిఏచ్ రంగయ్య మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గం అని అన్నారు. కేంద్రం లోని మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు మతాల మధ్య చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగిస్తున్నదని, దేశంలో ప్రజల ప్రజా స్వామిక హక్కులు కలరాశి, నియంతృత్వ పాలన తీసుక రావడానికి బిజెపి నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడం లో మినవేశాలు లెక్కిస్తున్నదని , ప్రధానంగా రైతు రుణమాఫీ అమలు చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హామీల అమలుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపు ఇచ్చారు. ఈ మహాసభలో పార్టి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ఈసంపెల్లి బాబు, కామ్రేడ్ భూక్యా సమ్మయ్య, కామ్రేడ్ కోరబోయినా కుమారస్వామి , జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి ముంజాల సాయిలు జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ శ్రీధర్ గ్రామ శాఖ కార్యదర్శులు గాదరి మల్లయ్య బసర బోయిన సోమయ్య చింతగింది తిరుపతి గ్రామ నాయకులు రమేష్ వెండి రాములు మద్ది అశోక్ఎండి శ్రీను బ్బొజు సత్యం చింతకింది రేణుకముద్దు రమేష్ మొద్దు సాంబయ్య ముందాల శ్రీను శోభన్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు




# ఉద్యమాల యోధుడు కొమురం భీం

### గిరిజన సోదరులు న్యాయపోరాటం చేయాలి

### ప్రభుత్వాలు మారిన గిరిజనుల జీవితాల్లో మార్పు లేదు

### ఆదివాసి తోటి సేవా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు



గీసుగొండ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) ప్రభుత్వాలు మారిన గిరిజనుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదని ఆదివాసి తోటి సేవా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు అన్నారు.గురువారం ఆదివాసీ తోటి తెగ సేవా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు ఆధ్వర్యంలో ఆదివాసీల అస్థిత్వ పోరాట ఉద్యమాల యోధుడు కొమురం భీమ్ 84 వ వర్ధంతి సందర్భంగా గీసుగొండ మండలం బొడ్డు చింతలపల్లి గ్రామం లో కొమురంభీమ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన ఆశయ సాధన జల్- జంగిల్ - జమీన్ ఉద్యమాన్ని మననం చేసుకున్నారు.ఈ సందర్భంగా గుర్రం రఘు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజంలోని ప్రజలు ఎంతో దోహదపడ్డారని,బిర్సా ముండా జార్ఖండ్, చోట నాగ్పూర్ ప్రాంతంలోనూ, కొమురం భీం తెలంగాణ ప్రాంతంలో,అలాగే ఆంధ్రప్రదేశ్లోని విశాఖ జిల్లాలో మన్యం ఆదివాసీలు,ఇంకా వివిధ ప్రాంతాల గిరిజనులు స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు.నేడు ప్రపంచంలో, దేశంలో,రాష్ట్రంలో ,జిల్లాల్లో ఎక్కడైనా ఆదివాసీలు అస్థిత్వం అంచులో కొట్టుమిట్టాడుతుందని పేర్కొన్నారు.తరతరాలుగా అడవిలో, కొండలలో జంతువులతో మమేకమై వాటితో అవినాభావ సంబంధం కలిగి సహజీవనం గడిపే ఆదివాసీలు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని తెలిపారు.75 ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ఒక గిరిజన మహిళ దేశ రాష్ట్రపతిగా ఎన్నిక కావడం హర్షించదగిన విషయమని, ఈ పరిణామంతో గిరిజనుల ఆత్మగౌరవం పెరుగుతుందేమో కానీ, వారి బతుకుల్లో సమూల మార్పులు వస్తాయనుకోవడం అసంబద్ధమే అన్నారు.ఆర్టికల్ 15 (4), 16 (4) ప్రకారం దేశంలో గిరిజనులకు అన్ని రంగాల్లో సరైన ప్రాతినిధ్యం ఉండాలని,2001 జనాభా లెక్కల ప్రకారం నిర్ధారించిన 7.5 శాతం రిజర్వేషన్లను మాత్రమే కేంద్రం కొనసాగిస్తున్నదని అన్నారు.2011 లెక్కల ప్రకారం 9.9 శాతం మేర పెంచాల్సి ఉందని,స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచిన ఆదివాసీ గిరిజనులకు ఇంకా సామాజిక,ఆర్థిక స్వాతంత్ర్యం రాలేదని అన్నారు.కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ రవాణా సౌకర్యం,రక్షిత మంచి నీరు,విద్యుత్తు,విద్యా సౌకర్యాలు లేని ఆదివాసీ గిరిజన గూడేలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వాలు గిరిజనుల కోసం కేటాయిస్తున్న బడ్జెట్ అర్హులకు దక్కడం లేదని,ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి,సంక్షేమం కోసం ఎన్ని ప్రభుత్వ సంస్థలు వచ్చినా ఎన్నెన్నో పథకాలు తెచ్చినా వారి జీవితాలలో విప్లవాత్మకమైన మార్పు రాలేదన్నది వాస్తవమన్నారు.హక్కులు, అభివృద్ధి,అధికారాల కోసం వారికి ప్రత్యేకంగా సంక్రమించిన చట్టాల పరిరక్షణ కోసం గిరిజన సోదరులు ప్రజాస్వామ్యబద్ధంగా న్యాయ పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.పభుత్వాలు ఆదివాసీ గిరిజనుల ఆర్థిక, సామాజిక,సాంస్కృతిక,రాజకీయ అభివృద్ధి, సంక్షేమం కోసం, రాజ్యాంగబద్ధంగా వారికి చెందాల్సిన హక్కులు, అధికారాలు, ఫలాలు దక్కే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు.ఇప్పటికీ కేంద్రం లో ఒక రాష్ట్రపతిగా ఒక ఆదివాసీ మహిళా, తెలంగాణ రాష్ట్రా లో ఒక మంత్రిగా ఆదివాసీ మహిళా ఉన్నా కూడా ఆదివాసుల జీవన ప్రమాణాలు ఏమి మారడంలేదని అన్నారు. భారతదేశ అత్యున్నతమైన'రాజ్యాంగం'కల్పించిన ప్రత్యేక హక్కులు ఒక మినీ రాజ్యాంగం గా చెప్పుకోవచ్చని పేర్కొన్నారు.కానీ వాటిని అమలుపరిచే ఆలోచన లేని బీజేపీ, కాంగ్రెస్ పాలకులు మణిపూర్ నుండీ మొదలుకొని ఛత్తీస్గఢ్ దమనకాండ లు, తెలంగాణ అత్యాచారాలు దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోలేక నిమ్మకునీరెత్తినట్టు ప్రవర్తిస్తూ ఆదివాసులను అడవి లోనుండే వెళ్లగొట్టే కుట్రలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నాయని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను,మేధావులను అర్బన్ తీవ్రవాదులుగా ముద్రవేస్తూ అణిచి పెట్టి జైలు గోడల మధ్యే చంపేస్తున్నాయని తెలిపారు.మనం నాటే మానవ రాజ్యం ఇదేనని,కొమురంభీం ఆశయమని,ఆయనకు అధికారికంగా దండ వేసే కాంగ్రెస్ పాలకులు కొమురంభీం స్వరాజ్య పాలన సిద్ధిని అందించకుండా ఆదివాసులను అడవి నుండి దూరం చేసి సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టుతుంటే మళ్ళీ ఆదివాసీ సమాజం మొత్తం ఏకమయ్యి ఐక్యత తో ఆదివాసి పోరాటాలకు సమాయత్తం కావల్సిన ఆవశ్యకత ఉందన్నారు.కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి సోయం రాజేందర్,ఉపాధ్యక్షుడు కొడప మహేష్, సోమ వెంకటస్వామి,కోశాధికారి సోమ సాంబయ్య, తోటి తెగ పరపతి సంఘ కోశాధికారి సోమ నాగరాజు, గ్రామస్తులు గుర్రం రవి, గుర్రం ప్రశాంత్,భిక్షపతి, గుర్రం రాజేందర్, శ్రీనివాస సదానందం,షెడ్మాకి సదానందం, సోమ లక్ష్మి, గుర్రం శ్రీలత పలువురు మహిళలు పెద్ద ఎత్తున హాజరైనారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల తోడ్పాటు



రఘునాథపల్లి అక్టోబర్ 17మేజర్ న్యూస్ సూర్య:-తాము చదువుకున్న పాఠశాలల్లోని విద్యార్థులకు క్రీడా సామాగ్రిని బహుకరించారు పూర్వ విద్యార్థులు. మండలంలోని ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలలో 2003-04 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు 16000 రూపాయల విలువ గల క్రీడా సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భారతపు రవిందర్ కు అందజేశారు. పూర్వ విద్యార్థుల ప్రతినిధులలో పుప్పాల వేణు ,డి రాజశేఖర్ బండి శంకర్ జక్కుల శివ యాకుబ్ పాషా, బొడ్డు జంపన్న, గాదె సంజీవ లు ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తొడ్పాటునందిస్తున్న పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు డా రవీందర్ అభినందిచారు. ఈ కార్యక్రమం లో ఫిజికల్ డైరెక్టర్ సోమన్న ఉపాధ్యాయ బృందం మరియు సిఆర్పీ శ్రీనివాస్,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతాం

### 8 ట్రాక్టర్లు పై ఇద్దరు వ్యక్తుల పై బైండోవర్ కేసులు నమోదు

### ఆకేరు వాగు నుండి ఇసుక లోడ్ తో వచ్చే ట్రాక్టర్ల దారిని జేసీబీ తో తొలగించిన వర్ధన్నపేట ఎస్.ఐ చందర్, రెవెన్యూ తహశీల్దార్ విజయ సాగర్

వర్ధన్నపేట.అక్టోబర్17(మేజర్ న్యూస్ సూర్య);వర్ధన్నపేట మండల వ్యాప్తంగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై నూతన ఎస్.ఐ చందర్ ఉక్కుపాదం మోపేదిశగా చర్యలు చేపట్టారు. తను ఛార్జ్ తీసుకున్న నాటినుండి ఇప్పటివరకు 8 ట్రాక్టర్లు పై కేసు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు.ఇకనుండి ఆకేరు వాగులో అక్రమంగా ఇసుక తొడాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకనుండి ప్రజలు అక్రమ ఇసుక రవాణా చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయసాగర్, ఆర్.ఐ ఆసీఫ్, రాజిరెడ్డి,పోలీస్ సిబ్బంది ఏలీయా తదితరులు పాల్గొన్నారు.

## మహా భోగ్ గోర్ మళావో కరపత్రాల ఆవిష్కరణ



నెక్కొండ, అక్టోబర్ 17: నెక్కొండ మండల కేంద్రంలో గురువారం మాజీ ఎంపీపీ జా టోతు రమేష్ నాయక్ గోర్ సేన, గోర్ శిక్వాడి ప్రతినిధుల ఆధ్వర్యంలో గోర్ మళావో కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండలంలోని అన్ని తండాలలో ఉన్న గోర్ బంజారా ప్రజలందరూ సంగారెడ్డి జిల్లా లో జరిగే మహా భోగ్ గోర్ మళావో కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని నవంబర్ 24,25 న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోర్ శిక్వాడి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హట్యా నాయక్ కోరారు. ఉమ్మడి జిల్లా వచారి బోడ కిషన్ నాయక్, గోర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు ధారావత్ కిషన్ నాయక్, మహిళ అధ్యక్షులు కమలాబాయి, నెక్కొండ మండల మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు వివిధ తండాల నాయకులు బాలాజీ, వాగ్య ,వెంకట్రాం, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం



శాయంపేట,అక్టోబర్17, (సూర్య న్యూస్ ) : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన దామెర మల్లయ్య (మాస్) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అనంతరం ఆర్థికసహాయంగా రూ,,1000, 25 కేజీల బియ్యం అందజేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరివెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుడుం రవీందర్, గజ్జి రమేష్, గజ్జి సాంబయ్య, పోతుగంటి స్వామి, పెండల పోషయ్య పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వంలో మహిళలు ముందంజలో ఉండాలి

**మహిళా మోర్చా ద్వారా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ**



వరంగల్ ప్రతినిధి అక్టోబర్17 మేజర్ న్యూస్(సూర్య)భారతీయ జనతా పార్టీ సభ్యత్వం కోసం మహిళా మణులు ముందంజలో ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. గురువారం వరంగల్ చౌరస్తాలో జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం బిజెపి సభ్యత్వ జిల్లా ప్రముకు కుసుమ సతీష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ భారతీయ మహిళా మణులు ప్రజలు నరేంద్ర మోడీ పాలనకు మద్దతు పలుకుతూ బీజేపీ సభ్యత్వం పొందుతున్నారని అన్నారు. గురువారం వరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా 57,000 మంది స్వచ్ఛందంగా సభ్యత్వం పొందడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా, రేపల్లె స్వర్ణజ, తోటకూరి రాజేశ్వరి, మార్త ఉష, పిట్ట సరస్వతి, ఐతం స్వరూప, దేవిక, అపర్ణ, శర్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకమ్ హరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా కొమరం భీమ్ 84 వ వర్ధంతి వేడుకలు





**-కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన ఆదివాసీ నాయకులు**

**-కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక**

**-తెలంగాణా సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత కొమరం భీమ్.**

**- జెల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసులు ఐక్యం చేసి పోరాడిన మహనీయుడు**

**- కొమరం భీమ్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే తరాల్ని ముందుకు నడపాలి**

**- ఇతరులు మన జాతి పై దాడి చేస్తే పార్టీలకు అతీతంగా ఏకమై ఎదుర్కోవాలి**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్**

బయ్యారం అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో ఆదివాసి కుల దొర పటేల్లు వీసం రాంమ్మూర్తి, వట్టం వెంకటేష్, మెస్సు సురేష్ ఆధ్వర్యంలో ఈ రోజు కొమరం భీమ్ 84 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ హాజరై కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భూక్య ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీకని, తెలంగాణా సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత కొనియాడారు. అలాగే కొమరం భీమ్ జెల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసులు ఐక్యం చేసి పోరాటం చేసిన మహనీయుడని, నిజాం పరిపాలనలో ఆదివాసి ప్రజలపై మహిళలపై హత్యలు అత్యాచారాలు చేస్తున్న క్రమంలో ముందుండి పోరాడిన పోరాట యోధుడని, అలాంటి గొప్ప నాయకుడిని మనందరం స్ఫూర్తిగా తీసుకొని మన రాబోయే తరాలను ముందుకు నడపాలని, ఇతరులు మన జాతీ పై కానీ, మనపై గాని దాడి చేస్తే పార్టీలకు అతీతంగా ఏకమై ఎదుర్కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావూరి రామచంద్రయ్య,చాట్ల సంపత్, పూసం వెంకటేశ్వర్లు, కారు పోతుల రాంమ్మూర్తి, బొమ్మగంటి రాంబాబు, చల్ల సురేష్, బోడ సాయి, దాసరి వీరభద్రం, మెస్సు రామయ్య, పోలయిన నాగేశ్వరరావు, కొట్టం వీరస్వామి, కుంజ వెంకటేష్,తాటి సారయ్య, వాసం,బాయ్యమ్మ, ఈసాల స్వరూప, గట్టు శీను, రామయ్య, పసుపులేటి సతీష్, పుల్లూరి బాలరాజు, ఈసం రాజు, పులసం రమేష్, దారం విరెంకుల్, ఇర్ప సాంబశివరావు,వట్టం సాంబశివరావు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు..

# అసమాన కాలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి జర్నలిస్టు ఆదర్శంగా తీసుకోవాలి




**-తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య.**

**తొర్రూరులో తొలితరం కలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ జయంతి వేడుక.**

తొర్రూరు అక్టోబర్ 17 మేజర్, న్యూస్ (సూర్య)అసమాన కాలం యోధుడు తొలితరం జర్నలిస్టు షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి ఒక్క జర్నలిస్టు ఆదర్శంగా తీసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొమనబోయిన యాకయ్య అన్నారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ తొర్రూరు మండల సభ్యుల ఆధ్వర్యంలో ఆసమాన కలం యోధుడు, నిజాం ప్రభుత్వ పాలనకు ఎదురు నిలిచి అక్షర తూటాలను పేల్చిన తొలితరం ఉద్యమ జర్నలిస్ట్ షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి సందర్భంగా యాకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురు తిరిగి కథనాలు రాసిన కలం కార్మికుడు షోయబ్ ఉల్లాఖాన్ అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని... ఇటీవల హైకోర్టు కూడా జర్నలిస్టులు ప్రభుత్వాలను ప్రశ్నించిన వారే నిజమైన జర్నలిస్టులని ప్రభుత్వాలను విమర్శించే కథనాలు రాసే హక్కు జర్నలిజానికి జర్నలిస్టులకు ఉందని ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ విమర్శిస్తూ కథనాలు రాసే వారిపై కేసులు పెట్టడం గాని వారిని భయభ్రాంతులకు గురి చేయడం గాని వారిని తిట్టడం గాని చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని తీర్పునివ్వడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారే నిజమైన కలం కార్మికులని ప్రతి ఒక్కరూ షయం ఉల్లాఖాన్ ను ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు చేను రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు సర్వి నాగరాజు, వేరుపుల మహేందర్, సభ్యులు చీకటి వీరన్న, మహంకాళి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాల పై పోలీసుల దాడులు

**100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

**ఒకరిపై కేసు నమోదు-ఎస్ ఐ మురళీధర్ రాజ్**

కేసముద్రం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఆదేశాను సారం గురువారం కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో మండలంలోని రంగాపురం గ్రామంలో గుడుంబా సవరలపై పోలీసులు దాడులు నిర్వహించారు. నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ.. ఈ దాడుల్లో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేయడంతో పాటు ఐదు లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని,100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వసం చేసినట్లు తెలిపారు.

మహబూబా బాద్ జిల్లాను గుడంబా రహిత జిల్లాగా రూపొందించడానికి పోలీసులు చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఎస్ ఐ మురళీధర్ రాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏ ఎస్సై ఇమామ్, కానిస్టేబుల్స్ రాజు మహేందర్,హైమ,అరుణ పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి ని గెలిపిద్దాం - టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి



మరిపెడ,అక్టోబర్ 17,మేజర్ న్యూస్(సూర్య):ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో విద్యారంగా అభివృద్ధిలో నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి ని గెలిపిద్దామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు.గురువారం మరిపెడ మండలంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రచార కార్యక్రమంలో భాగంగా గురుకులాలు కళాశాలలో ఉన్నత పాఠశాలలో ప్రచార కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురంలో ఏర్పాటుచే చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రతినిధిగా ఉంటూ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు కావడంలో ముఖ్యపాత్ర వహించారని, అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలో ఆదర్శ పాఠశాలలో గురుకుల పాఠశాలలో నెలకొన్న పలు సమస్యల పట్ల స్పందించి ప్రశ్నించే గొంతుకగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని అన్నారు.ప్రభుత్వాలు ఏమైనా ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలిచారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులను మొత్తం పాఠశాల అభివృద్ధికి కేటాయించాలని ప్రభుత్వం ఇచ్చిన వేతనాన్ని కూడా సంఘాన్ని కేటాయించి కేవలం తన ఉపాధ్యాయ పెంచిన తో మాత్రమే జీవితాన్ని కొనసాగిస్తూ నేటి సమాజానికి ఆదర్శగా నిలిచారన్నారు.రానున్న ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్సీగా వారికే మొదటి పరాధనేత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు షెడ్యూల్ రిలీజ్ చేశారు నవంబర్ 6 వరకు కొత్త ఓటర్ నమోదు ప్రక్రియ ఉంటుందని నవంబర్ 23 న తుది జాబితా విడుదలవుతుందన్నారు ఓటర్ జాబితా పై అభ్యంతరలు ఏమైనా ఉంటే డిసెంబర్ 9వ తేదీ వరకు సవరణ చేసి విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి చివరి వారం లేదా ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే అవకాశం ఉందన్నారు.యుటిఎఫ్ కార్యకర్తలు నాయకులు తమ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ, ప్రధాన కార్యదర్శిలు యూఖుబ్,కార్యదర్శి నందిగామ జనార్దన్ చారి, మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ ప్రభాకర్ లు,కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు,యాకయ్య, నాగరాజు,మంగు,దేవ్లా, తదితరులు పాల్గొన్నారు

# నోటీసులు అందజేత



కురవి అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండల కేంద్రము వెలుగు గ్రామ సంఘం లోని స్త్రీ నిధి బకాయిపడ్డ సంఘాల సభ్యులకు స్త్రీ నిధి అధికారులు, గ్రామ సంఘం అధ్యక్షులు, మరియు గ్రామ సంఘం అసిస్టెంట్ కలిసి నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ మారుతి మాట్లాడుతూ స్త్రీ నిధి అనేది మహిళా సంఘాల కోసం ఏర్పాటు చేయబడ్డ సంస్థ అని అతి తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తూ రుణబీమా అమలు చేస్తూ వివిధ రకాల వ్యాపారాల కోసం అందజేస్తున్న రుణాలను తీసుకొని ప్రతి నెల చెల్లించాల్సిన వాయిదాలను సక్రమంగా చెల్లించని సంఘ సభ్యులనుండి బకాయిల వసూళ్లు ,లక్ష రూపాయల పైబడిన బకాయి గల మూడు సంఘాలకు నోటీసులు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు.నోటీసులు అందిన తర్వాత వారం రోజుల లోపల చెల్లించని యెడల చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ నాగమణి, గ్రామ సంఘం అసిస్టెంట్ హబీబా, మండల సమాఖ్య ఓబి స్రవంతి, వీరభద్ర పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మదిలో గంట సంజీవరెడ్డి

**కాంగ్రెస్ పార్టీ మానుకోట జిల్లా**

**అధ్యక్షులుగా గంట సంజీవరెడ్డి...?**

**సంజీవరెడ్డి జీవితం ప్రజలకే అంకితం**

**40 సంవత్సరాలుగా రాజకీయ జీవితం**



కేసముద్రం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా కేసముద్రం మండలం,కల్వల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. గత 40 సంవత్సరాల నుండి రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న గంట సంజీవరెడ్డి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఓ మారు మార్కెట్ కమిటీ చైర్మన్ గా, 10 సంవత్సరాలు మండల పార్టీ బాధ్యతలు నిర్వహించారు. అదేవిధంగా ఇప్పటికి మూడుసార్లు కల్వల గ్రామ సర్పంచ్ గా, ఓ సారి ఎంపీటీసీగా,కేసముద్రం సింగిల్ విండో చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించి ప్రజలు,పార్టీ అధిష్టానం మన్ననలు పొందిన సంజీవరెడ్డి ప్రస్తుతం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అందరితో కలిసి మెలిసి ఉండి, పార్టీ కార్యకర్తలు, ప్రజలకు ఆపదలో అండగా నిలుస్తూ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకుంటున్న సంజీవరెడ్డి పేరును డీసీసీ అధ్యక్షులుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పరిశీలించినట్లు సమాచారం.ప్రస్తుత డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కి రాష్ట్రస్థాయిలో లేదా ఎమ్మెల్సీ పదవీ ఇచ్చే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నందున జిల్లా పార్టీని నడిపే సత్తా సంజీవరెడ్డి కి మాత్రమే ఉన్నట్లు ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గంట సంజీవరెడ్డికి జిల్లాలోని డోర్నకల్, మహబూబాబాద్,ఇల్లందు నియోజక వర్గాలలో సైతం గట్టి పట్టు ఉంది. గంట సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి గా, పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి గా పనిచేసి ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు,ఎంపీ గెలుపులో కీలక పాత్ర పోషించారు.ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి అత్యంత సన్నిహితులు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం పేరు పెట్టి పిలిచే వ్యక్తులలో సంజీవరెడ్డి ఒకరు కావడం విశేషం. అంతేకాకుండా రాష్ట్ర మంత్రి సీతక్క, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మురళి నాయక్, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లకు సైతం సంజీవరెడ్డి అత్యంత సన్నిహితంగా ఉంటూ జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిసింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మహబూబాబాద్ జిల్లా రాజకీయాలలో అజాతశత్రువుగా ఉంటూ కష్టం వచ్చిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటూ అందరిని సమన్వయ పరిచే వ్యక్తిగా పేరున్న సంజీవరెడ్డి జిల్లా రాజకీయాలలో వర్గాలకు తావు లేకుండా పార్టీని ఏకతాటిపై నడిపించే వ్యక్తిగా సంజీవరెడ్డికి చక్కని పేరు ఉండడం వల్ల జిల్లా అధ్యక్ష పదవి అతనిని వరించే అవకాశం మెండుగా ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# సమగ్ర కుల గణన యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలి

**జనాభ లెక్కల ద్వారనే అందరికి సమాన న్యాయం**

**కుల గణన చేపట్టి స్థానిక ఎన్నికలు జరుపాలి**

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు**

**తాటిపాముల వెంకట్రాములు**




వరంగల్ ప్రతినిధి అక్టోబర్17 మేజర్ న్యూస్(సూర్య)రాష్ట్రంలో సమగ్ర కుల గణన యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మంత్రులు అధికారులతో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో బీసీల ఆర్థిక సామాజిక కుల గణన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, 60 రోజులలో సర్వే పూర్తి చేసి డిసెంబర్ 9 లోపు నివేదికను సమర్పించాలని ఆదేశించారన్నారు. కాని రాష్ట్రంలో కేవలం బీసీల కులగణన చేస్తేనే సరిపోదని రాష్ట్రంలోని సమస్త కులాల ఆర్థిక రాజకీయ సామాజిక విద్యా పరమైన మొదలైన అంశాలతో కూడిన సమస్త కులాల జనగణన జరగాలని అన్నారు. అన్ని కులాల జనాభా లెక్కలు నికరంగా తేల్చినప్పుడే ఆయా కులాల జనాభ ప్రాదిపదికన వారి అభివృద్ధికి సంక్షేమానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకునే వీలుంటుందన్నారు. తరతరాలుగా అన్ని రంగాల్లో అణిచివేతకు, అవమానాలకు, అన్యాయాలకు గురైన బీసీలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తూతూ మంత్రంగా కాకుండా శాస్త్రీయమైన పద్ధతిలో అన్ని కులాల జనాభ లెక్కలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. సమగ్ర కుల గణన పూర్తి అయిన తర్వాతే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గుడుంబా స్థావరాలపై విస్తృత దాడులు

**-20లీటర్ల నాటుసారా,100లీటర్ల పానకం ధ్వంసం**

**-గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు**

**-సీరోల్ ఎస్సై సి హెచ్ నాగేష్**



-కురవి అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు సీరోల్ మండలంలోని గోప తండాలో గుడుంబా స్థావరాలపై సీరోల్ ఎస్సై సిహెచ్ నాగేష్ తన సిబ్బందితో కలిసి గురువారం దాడులు నిర్వహించారు. 20 లీటర్ల నాటుసారా ను సీజ్ చేసి,100లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై సిహెచ్ నాగేష్ మాట్లాడుతూహా గ్రామాలలో గుడుంబా క్రయవిక్రయాలకు పాల్పడితేహాకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.

# కురవిలో షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలు



కురవి అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): షోయబుల్లాఖాన్ జయంతి సందర్భంగా ఐజెయు ఆధ్వర్యంలో గురువారం కురవి మండల కేంద్రంలోని బాస్కర పంక్షన్ హాల్ లో టియుడబ్ల్యూజె(ఐజెయు) కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్ అధ్యక్షతన షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా పాల్గొని అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనవివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహాదేవ్, టియుడబ్ల్యూజె(ఐజెయు)కురవి మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్ నాయక్, సీరోలు మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న గౌడ్, కురవి మండల సహాయ కార్యదర్శి ఎస్ కె ఖాజా, కార్యవర్గ సభ్యులు కొప్పుల శ్రీనివాస్, పెద్దబోయిన శ్రీశైలం యాదవ్, కమటం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుని పరామర్శించిన కూనంనేని



కురవి అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య):సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరి నాగేశ్వర్ రావు తండ్రి సిపిఐ సీనియర్ నాయకులు సత్యమయ్య అస్వస్థతతో గత కొన్ని రోజుల క్రితం మరణించగా విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సా%శీ%భశివ రావు వారి చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు .కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి హేమంతరావు ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ముండ్ల రమేష్, మల్లేడి కోటయ్య, నామ సైదులు రవి వెంకటేశ్వర్లు పిట్టల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్వేతార్కలో వాల్మీకి జయంతి పూజ




శ్వేతార్కలో వాల్మీకి జయంతి పూజకాజీపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట స్వయంభూ శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో రామాయణాన్ని రాసినటువంటి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఆనంద్ కుమార్ త్రిపాఠి ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి ప్రముఖ భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు ఠాకూర్ అర్జున్ సింగ్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం పౌర్ణమి తిథి సందర్భంగా దేవాలయంలో ఉన్న శ్రీ పరివార సమేత సత్యనారాయణ స్వామి వారికి వ్రతాన్ని నిర్వహించుకోవడం జరిగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది.

## మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం

**మిషన్ భగీరథ ఎస్ఈ సురేందర్**




తొర్రూరుఅక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామాలలో చేతిపంపులను మరమ్మతులు చేసి మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ శాఖ ఎస్ఈ ఎ.సురేందర్ అన్నారు. గురువారం తొర్రూరు,పెద్దవంగర మండలాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన మంచినీరు సక్రమంగా అందించేందుకు గ్రామానికి మంచినీటి సహాయకులను నియమించడం జరుగుతుందన్నారు.అందులో భాగంగానే తొర్రూరులో మంచినీటి సహాయకునికి 4 రోజులపాటు చేతిపంపుల నిర్వహణ, నల్లాల లీకేజీలు, బోర్లు, బావులలో ఉన్న మోటర్లు, స్టార్టర్లు, వైర్లు, ఫీజులపై శిక్షణ అందించి వాటి మరమ్మత్తులపై అవగాహన కల్పించి ప్రాక్టీస్ చేపిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ పూర్తయిన తర్వాత ఎంపిక చేసి సర్టిఫికెట్లు అందిస్తామన్నారు.గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ శాఖ ఏఈఈ లు పి.వెంకటేశ్వర్ రెడ్డి, యాకుబ్ పాషా,నిశాంక్,మంచి నీటి సహాయకుల జిల్లా శిక్షకుడు ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల పట్టు వస్త్రాలు,కలుశాన్ని సమ్మి గౌడ్ కు అందజేసిన కాట్రపల్లి యువత



కేసముద్రం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో జై జగన్మాత కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజుల పాటు ఉన్న కలశాన్ని, అదేవిధంగా ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను కాట్రపల్లి యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు గురువారం అందజేశారు.ఈ సందర్భంగాసమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఆ దుర్గామాత తల్లి పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు,కలశం కమిటీ ద్వారా నాకు అందే విధంగా చూసిన జగన్మాతకు,కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో యువత చీకటి ప్రశాంత్ గౌడ్,సురేష్ గౌడ్, సంతోష్ గౌడ్,ప్రణయ్, మహేష్, సందీప్, సాయికుమార్, రాజకుమార్,రాజేంద్ర చారి,స్రవంతి,వెంకటేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశత్వం పై పోరాడిన కలం యోధుడు షోయబుల్లాఖాన్



గార్ల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతోహొనిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికించిన అక్షర వీరుడు షోయబుల్లా ఖాన్ అని టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) జిల్లా నాయకులు షేక్ బుడాన్ అన్నారు. నిజాం నవాబు కాలంలో అన్యాయాన్ని తన కలంతో రచనల ద్వారా ఎదురించిన అమరుడు షోయబుల్లాఖాన్ జయంతిని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సి హెచ్ శ్రీనివాస్ పిలుపు మేరకు స్థానిక అమరవీరుల స్తూపం వద్ద గురువారం ఐజేయూ మండల అధ్యక్షుడు నేలం శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షోయబుల్లాఖాన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణప్రాయంగా వదలిన ధీరుడు పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడుగా తన రచనలతోహొతెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడిని లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు, నిఖార్సైన వాడి వేడితో కూడినహొతిన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు అని,తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు అని కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రూపన్ శంకర్ జిల్లామండల నాయకులు రావూరి ప్రశాంత్ వజ్రం నాగేశ్వర్ రావు జాన్ ఖాన్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు శ్రీనివాస్ వెంకన్న కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అధిక సాంద్రత పత్తి సాగు పై క్షేత్ర స్థాయి సమావేశం






వరంగల్ ప్రతినిధి అక్టోబర్17 మేజర్ న్యూస్(సూర్య)పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విద్యాలయం పరిధిలో కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, వరంగల్ ఆధ్వర్యంలో అమలవుతున్న అధిక సాంద్రత పత్తి సాగు పైన ఖిలా వరంగల్ తూర్పు గ్రామం లో క్షేత్ర స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి పంటను సాగు చేయడం వలన కూలీల ఖర్చు పంట కాలం తగ్గుతుందని, ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు.కావున రైతులు ఈ పద్ధతిలో పత్తి సాగు చేయాలని సూచించారు.తర్వాత కె.వి.కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న మాట్లాడుతూ ఈ పద్ధతిలో పంట కాలం తక్కువగా ఉంటుందని కాబట్టి రైతులు పత్తి పంటను తీసి వేసి ఇతర పంటను వేసుకోవడం వలన ఇతర ఆదాయం పొందవచ్చునని దీని వలన రైతు ఆదాయం పెరుగుతుందని, పంట మార్పిడి కూడా అవుతుందని తెలిపారు.వరంగల్ జిల్లాలో 360 ఎకరాల లో అధిక సాంద్ర పద్ధతిలో పత్తి సాగు చేస్తున్నారు. ఈ ఏడాది పత్తి నాణ్యత పరీక్ష కూడా చేపట్టడం జరుగుతుంది అని తెలియ జేశారు.అధిక సాంద్రతలో పత్తి సాగు చేయడం వలన గులాబి రంగు పురుగు ఉధృతి నుండి పంటను కాపాడుకోవచ్చని, దీని నివారణకు రైతులు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని తెలిపారు.తర్వాత రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రీయ సలహాలు,సూచనలు ఛేశారు.

రైతు వేసిన పత్తి క్షేత్రాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య, నూజివీడు విత్తన సంస్థ రీజినల్ మేనేజర్ రమణారెడ్డి,ఏరియా సేల్స్ మేనేజర్ మురళీమోహన్, నూజివీడు డిస్ట్రిబ్యూటర్ రామచంద్ర రెడ్డి,వరంగల్ ఏఓ రవీందర్ రెడ్డి,గీసుకొండ ఏవో హరిప్రసాద్,కార్పొరేటర్ భోగి సువర్ణ,నూజివీడు సేల్స్ ఆఫీసర్ నాగరాజు,హర్ష రెడ్డి,సాయి చంద్, రైతులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా డాక్టర్ నిఖిత -డాక్టర్ అవినాష్ ల ఎంగేజ్ మెంట్

కాజీపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం మడికొండ లో గల సత్యసాయి కన్వేషన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా సుజాత-రాఘవరెడ్డి కనిష్ట పుత్రిక డాక్టర్ నిఖిత నిశ్చితార్థం విశ్రాంత అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎరమద వెంకట్ రెడ్డి- రమాదేవిల కనిష్ట పుత్రుడు డాక్టర్ అవినాష్ తో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి, కొండా సురేఖ, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాడి కౌసిక్ రెడ్డి, నర్సం పేట ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, వివిధ




రంగాల ప్రముఖులు హాజరై, కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## లయన్స్ కిచెన్ హెూటల్ ని ప్రారంభించిన మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ భాస్కర్



కాజీపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణంలోని బాపూజీ నగర్ ప్రధాన రహదారి పైన లయన్స్ కిచెన్ హెూటల్ ని ప్రారంభించారు. ఈ హెూటల్ ప్రారంభోత్సవానికి మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ భాస్కర్ హాజరై రిబ్బన్ కట్ చేసి హెూటల్ ప్రారంభోత్సవం చేశారు. నూతన హెూటల్ ని ప్రారంభించడానికి వచ్చిన ముఖ్యఅతిథికి బొకేతో స్వాగతం పలికిన స్థాపకులు అనిత వేణు ఈ సందర్భంగా దాస్యం వినయ భాస్కర్ మాట్లాడుతూ పర్స అనిత వేణు దంపతులు ఉన్నత చదువులు చదివి కూడా స్వయం కృషితో ఎదగాలనే ఆలోచనతో ఈ హెూటల్ ని ప్రారంభించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృధా చేసుకోకుండా, నలుగురికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా ఆలోచించి జీవితంలో స్థిరపడాలని వారన్నారు. అనిత వేణు స్థాపించిన లయన్స్ కిచెన్ హెూటల్ దినదిన అభివృద్ధి చెందాలని, వీరి హెూటల్ ఇంకో నలుగురికి జీవనోపాధి పొందేలా ఎదగాలని, అభివృద్ధి చెందాలని దాస్యం వినయ భాస్కర్ నిండు మనసుతో వారిని ఆశీర్వదించడం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం అనిత వేణు దంపతులు వినయ్ భాస్కర్ ని శాలువాలతో సన్మానించడం జరిగింది.

## క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన





పరకాల రూరల్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం రైతువేదిక నందు క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు పంటల సాగు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంపెనీ జోనల్ మేనేజర్ ప్రశాంత్.ఆర్బిఎం శ్రీనివాస్.ఆర్ ఎమ్ ఎమ్ నరసింహారెడ్డి.డిజిఎం యుగంధర్.ప్రొడక్ట్ మేనేజర్ ప్రవీణ్ .ఆర్చి.హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి.పత్తి.మిరప.మొక్కజొన్న.ఇతర పంటల సాగుపై పంటలకు వచ్చే రోగాలపై వాటి నియంత్రణపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిడి పుట్ట క్రాంతి కుమార్ మరియు గ్రామంలోని 200 మంది రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలం వీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలు



పరకాల రూరల్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్నడకూడ మండల కేంద్రంలో ఘనంగా కలం వీరుడు షోయబ్ ఉల్లాఖాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతోప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికించిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు.ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీపరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిరస్థానం పొందిన కలం యోధుడు. లక్ష్యసాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రావు. రైతు సమితి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు. పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాములను,దర్శించుకున్న శివసత్తులు.





కొత్తగూడ అక్టోబర్ 17 (మేయర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలో గత వారం రోజుల క్రితం శ్రీరామచంద్రుడి ఆనవాళ్లు బయటపడ్డాయని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు, భక్తి పరవశంతో నిర్వహిస్తున్న గ్రామస్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుండి గుంజేడు ముసలమ్మ తల్లిని దర్శించుకోవడానికి వెళ్లే భక్తులు పెద్ద సంఖ్యలో సీతారాములు వెలసిన ప్రాంతానికి వచ్చి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న శివసత్తులు మండల కేంద్రంలో ముత్యాలమ్మ గుడి ప్రాంగణం నుండి సీతారాములు కొలువై ఉన్న ప్రాంతానికి జై శ్రీరాం జై హనుమాన్ అంటూ భజనలు కీర్తనలు చేస్తూ ఆ దేవుని వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రోజున భజరంగ్ దళ్, ధర్మ జాగరణ,విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ సీతరామ చంద్ర మూర్తి స్వామి వారి నగర సంకీర్తన జరుగును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు.

# రామప్పలో మూడో రోజు కొనసాగిన వరల్డ్ హెరిటేజ్ కాంపెయిన్ విశేషాలు










## -అలరించిన పేర్ని నిత్య ప్రదర్శనలు

వరంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 17మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని సుప్రశిద్ధ దేవాలయం నెస్కో గుర్తింపుపొందినరామప్ప (పాలంపేట గ్రామం)లో నిర్వహిస్తున్న వరల్డ్ హెరిటేజ్ కాంపెయిన్ మూడవరోజు కొనసాగింది. ఉదయం యోగా గురువు రాంబాబు అధ్యయంలో రామప్ప దేవాలయంలో గంటపాటు యోగాసనాలు వాలంటీర్స్ కి నేర్పించారు. పాలంపేట రైతు వేదికలో ప్రొఫెసర్ మధు వోటరి పురాతన కట్టడాలకు వాడిన మెటీరియల్స్ పై వివరించారు సాయంత్రం రామప్ప దేవాలయంలో పేర్ని రంజిత్ బృందం నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు,పేరినిరంజిత్ ఆధ్వర్యంలో ఆయన శిష్యులు సంతోష్, గురుదేవ్, లోహిత్, చందు, పల్నాటి శ్రీజ, బండారి తేజశ్విని,పిడి సోజు సమీక్ష, జంటిరిత్విక, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్య కిరణ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు శ్రీధర్ రావు శ్రీనివాస్, బాబు, టూరిజం గైడ్స్, టూరిజం, పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సంకెళ్ళు మోస్తున్న మీడియాకు షోయబ్ స్ఫూర్తి.

## (ఐజేయూ) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ పాషా

## కొత్త గూడ లో ఘనంగా షోయబుల్లా ఖాన్ 104వ జయంతి వేడుకలు





కొత్తగూడ అక్టోబర్ 17 (మేజర్ న్యూస్ (సూర్య)పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామిక విలువలు కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన అక్షర యోధుడు షోయబుల్లా ఖాన్ అని,మతోన్మాదం దేశమంతటా మరోసారి ప్రజ్వరిల్లుతున్న ప్రస్తుత తరుణంలో ఆయన పోరాటాన్ని, త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉంది అని,ఆయన బోధించిన సమభావన స్ఫూర్తిని ఆవాహన చేసుకోవాలి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ పిలుపునిచ్చారు. గురువారం నాడు మండల కేంద్రము లో షోయబుల్లా ఖాన్ 104 వ జయతి నీ పురస్కరించుకొని స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులుఅర్పించారు.అనంతరం మండల కేంద్రంలో నీ బురుగుంపు ఎంపీయూపిఎస్ పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐజేయూ మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ మాట్లాడుతూ ఉస్మానియావిశ్వవిద్యాలయంలోచదువుకొనిప్రభుత్వోద్యోగంలో చేరకుండా ఆదాయం తక్కువైనప్పటికీ జర్నలిస్టు వృత్తిని షోయబ్ ఎంచుకున్నారు అని,జీ హుజూర్ అనకుండా స్వేచ్ఛగా బతకడమే గాకుండా పదిమందిని,చైతన్యపరి చేందుకు ఈ రంగమే గొప్పదని తలిచిండు అని 'తేజ్' రాయత్, ఇమ్రోజ్, అనే పత్రికలను స్థాపించి నిజాం ప్రభుత్వాన్ని, అధికార వర్గాన్ని విమర్శించడంతో పాటు బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలంటూ ధైర్యంగా కథనాలను రాసి, కాసిమ్ రజ్వీ, ఆయన నేతృత్వం వహిస్తున్న సంస్థ 'ఇత్తెహాదుల్ ముస్లిమీన్' ప్రచారంలో పెట్టే రెచ్చగొట్టే ప్రసంగాలను ఎండగడుతూ వ్యాసాలు, సంపాదకీయాలు, వ్యాఖ్యలు రాశారు అని,
ఇవ్వాళ పత్రికా స్వేచ్ఛ ర్యాంకింగ్‌ల్లో మొత్తం 180 దేశాల్లో ఇండియా 161వ స్థానంలో ఉన్నది. 'రిపోర్టర్స్ విథౌట్ బార్డర్స్' అనే సంస్థ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. జర్నలిస్టు రాణా అయూబ్ పోస్టులను ప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గి 'ట్విటర్' సంస్థ తొలగించింది. జర్నలిస్టు రవీష్‌కుమార్, తులసి చందు ఇట్లా వందలాది ప్రశ్నించే వారిని ట్రోలింగ్ చేయడం, కొన్ని చోట్ల భౌతిక దాడులకు గురి చేయడం నిత్యకృత్యమయింది. ఇట్లా మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్న ప్రస్తుత తరుణంలో దేశ ఐక్యత, లౌకిక, ప్రజాస్వామిక విలువల కోసం, పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేసే, నిజాల్ని వెలుగులోకి తెచ్చే జర్నలిస్టుల హక్కుల కోసం ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడిన హైదరాబాద్ వీరుడు షోయబుల్లా ఖాన్‌ని మళ్ళీ మళ్ళీ స్మరించుకోవాలి అని, షోయబుల్లా ఖాన్ హత్య ప్రజాస్వామ్యానికి, లౌకిక విలువలకు, పత్రికా స్వేచ్ఛకు పెద్ద విఘాతం. ఆయన చనిపోయి 75 ఏండ్లయిన తర్వాత కూడా ఇప్పుడు అంతకంటే పెద్ద ప్రమాదాన్ని మీడియా ఎదుర్కొంటున్నది. రాజ్యాంగం మనకు ఆర్టికల్ 19(1)ఎ లో కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలుగుతున్నది. ఇట్లాంటి సందర్భంలో మనం మరింతగా షోయబుల్లాఖాన్ లాంటి త్యాగధనుల స్ఫూర్తిని ఆవాహన చేసుకోవాలి. ఇది సెక్యులర్ శక్తులు ప్రస్తుత మతోన్మాద సందర్భంలో చేయాల్సిన అవసరమైన పనీ అని,ప్రస్తుతం దేశమంతటా రగులుస్తున్న చిచ్చును చల్లార్చాలన్నా, షోయబ్ ఆశయాలు సదా ప్రచారంలో ఉండాలన్నా ఆయన స్మారకంగా ప్రతియేటా 'హిందూ%–%ముస్లిం' ఐక్యతను కాపాడి, పెంపొందించే ఒక ఉత్తమ జర్నలిస్టుకు తెలంగాణ 'మీడియా అకాడెమి' తరపున అవార్డు ఇవ్వాల్సిన అవసరమున్నది. అంతేగాదు ఆయన జీవితాన్ని పాఠ్యాంశంగా బోధించాల్సిన అవసరమున్నది సల్మాన్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు అడ్డగట్ల నరేందర్, ఐజేయూ జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరుశురాం,మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,ముఖ్యసలహాదారులు బొజ్జ సునీల్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్,ఉబ్బనీ శ్రీహరి,సంతోష్, ఎజాజ్,అలీ,రాజుకుమార్ ,దేవేందర్,రాకేష్, వెంకన్న,అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.